సంపుటి : 9
సంచిక : 353
సోమవారం
14 సెప్టెంబర్ 2026
పేజీలు : 12
వెల : 2/-
E-PAPER

# విశ్వం వాయిస్

10 YEARS CELEBRATING

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY.

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT

CERCULATED AT : • WEST GODAVARI • VISAKHAPATNAM • SRIKAKULAM • VIJAYANAGARAM • VIJAYAWADA • HYDERABAD • BANGLORE • CHENNAI, • DELHI • MUMBAI • TIRUPATHI • ANANTAPUR • GUNTUR • KADAPA • KHAMMAM • KARIMNAGAR • KURNOOL • NELLORE • NIZAMABAD • ONGOLE




Contact For Ads:
7579339999

ప్రజలందరికీ

# వినాయక చవితి శుభాకాంక్షలు




## ముఖ్యమంత్రి చంద్రబాబు



- రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు
- అన్ని వర్గాలను ఏకం చేసే సామాజిక పండుగ అని వెల్లడి
- మట్టి వినాయక ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపు
- రాష్ట్ర అభివృద్ధికి ఆటంకాలు తొలగాలని గణనాథుడిని ప్రార్థించినుట్లు వెల్లడి

**ముఖ్యమంత్రి సందేశం**

- ప్రతి ఇంటా భక్తిశ్రద్ధలతో వినాయకుడిని కొలవాలి.

**అమరావతి, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి, విజయాలను అందించే వినాయకుడిని ప్రతి ఇంటా భక్తిశ్రద్ధలతో కొలుస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పందిస్తూ, "వినాయక చవితి అనేది ఊళ్లు, పట్టణాలు అనే తేడా లేకుండా వాడవాడలా ఎంతో ఘనంగా జరుపుకునే పండుగ. అన్ని వర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చే గొప్ప సామాజిక వేడుక ఇది" అని వివరించారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను నొక్కిచెబుతూ, ప్రజలందరూ మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. తద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడు కుంటూనే పర్యావరణానికి మేలు చేసినవారమవుతామని సూచించారు. ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా ఆశీర్వదించాలని తాను గణనాథుడిని ప్రార్థిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తన సందేశంలో వివరించారు.

# ముగ్గురు అగ్ర నేతల ఐక్యత




**ఢిల్లీ, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** బ్రిక్స్ సదస్సులో భారత్, చైనా, రష్యా అగ్ర నేతలు నరేంద్ర మోదీ, జిన్‌పింగ్, పుతిన్ ఐక్యత చాటారు. మోదీ మధ్యలో నిలుచుని ఉండగా.. పుతిన్ ఆయనకు కుడివైపు, జిన్‌పింగ్ ఎడమవైపు ఉండి చేతిలో చెయ్యేసి కనిపించారు. 18వ బ్రిక్స్ సదస్సులో ఇదో అరుదైన దృశ్యంగా నిలిచింది. బ్రిక్స్ వేదికలో వెనుక తెరమీద తమిళనాడులోని రామనాథస్వామి ఆలయం కనిపిస్తుండగా దేశాధినేతలకు ప్రధాని మోదీ స్వాగతం పలికారు. తన స్వాగతోపన్యాసంలో ఆ ఆలయ విశిష్టతను ప్రధాని వివరించారు.

**మర్రి మొక్కలు నాటిన బ్రిక్స్ నేతలు:** బ్రిక్స్ సదస్సు జరుగుతున్న భారత్ మండపం ప్రాంగణంలో ప్రధాని మోదీతో పాటు 9 సభ్య దేశాల నేతలు శనివారం మర్రి మొక్కలను నాటారు. 'అమ్మ పేరుతో ఒక చెట్టు' నినాదంలో భాగంగా వీరందరూ వరుసగా నిలుచుని ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. నూతన ఆవిష్కరణలు, సాంకేతికత, వ్యవస్థాపకత రంగాల్లో మన దేశ సామర్థ్యాల పురోగతిని కళ్లకు కట్టేలా దిల్లీలోని భారత మండపంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను బ్రిక్స్ నేతలు శనివారం సందర్శించారు. 'భారత్ ఇన్నోవేట్స్ ఎక్స్‌పొజిషన్' పేరుతో నిర్వహించిన ఈ ప్రదర్శనలో 37 డీప్-టెక్ ఆవిష్కరణలు ఆకట్టుకున్నాయి.

**సగానికి ప్రాతినిధ్యం**

బ్రిక్స్ కూటమి 11 అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలతో కూడిన ప్రభావిత కూటమి. 49.5శాతం జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. 40శాతం ప్రపంచ జీడీపీ కలిగి ఉంది. 26శాతం అంతర్జాతీయ వాణిజ్యం నెరపుతోంది.

ఆరోపణలు ఆపకపోతే

# ప్రజాగ్రహం తప్పదు

వైసీపీకి మంత్రి దుర్గేశ్ హెచ్చరిక



**విజయవాడ, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీపై వైఎస్సార్‌సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తీవ్రంగా ఖండించారు. నిరాధారమైన ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. విజయవాడలోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో కేవలం 148 రోజుల రికార్డు వ్యవధిలోనే 16,347 ఉపాధ్యాయ పోస్టులను అత్యంత పారదర్శకంగా భర్తీ చేశామని దుర్గేశ్ తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు దక్కకూడదనే దురుద్దేశంతో వైఎస్సార్‌సీపీ ఏకంగా 335 పిటిషన్లు వేసిందని ఆరోపించారు. ఆ పార్టీకి మిగతా .. 2లో..

ఆపరేషన్ అరణ్య.. స్మగ్లర్లను పట్టుకున్న సిబ్బందికి

# పవన్ కల్యాణ్ అభినందన



**అన్నమయ్య, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎర్ర చందనం అక్రమ రవాణాను అడ్డుకొని, స్మగ్లర్లను పట్టుకున్న అటవీశాఖ సిబ్బందిని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. స్మగ్లర్లను పట్టుకునే క్రమంలో వారు గాయపడటం బాధాకరమన్నారు. అన్నమయ్య జిల్లా రొంపిచర్ల మండలం బొమ్మాయిపల్లి గ్రామ సమీపంలో ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు చేపట్టిన 'ఆపరేషన్ అరణ్య'లో భాగంగా విధులు నిర్వహిస్తున్న అటవీ సిబ్బంది వాహనాన్ని శనివారం రాత్రి దుండగులు ఢీ కొట్టారు. ఈ ఘటనలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కె.ప్రకాశ్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు పి.రెడ్డి ప్రసాద్, కె.ప్రతాప్, డ్రైవర్ చరణ్ గాయపడినట్లు తెలుసుకున్న పవన్.. వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. గాయపడిన సిబ్బందికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, చికిత్సకు అయ్యే మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని భరోసా ఇచ్చారు. అందుకు అవసరమైన చర్యలు మిగతా .. 2లో..

డీఎస్సీ పోస్టింగ్‌లో అక్రమాలు జరిగాయంటూ

# జగన్ ఆరోపణలు

**65 మార్కుల నుంచి 77 మార్కులకు మారిన వైనంపై సందేహాలు**
**అర్హత లేని టెట్ పేపర్‌తో ఉద్యోగం ఇచ్చారని విమర్శ**
**ఈ స్కాంపై చంద్రబాబు నైతిక బాధ్యత వహించాలని డిమాండ్**



**తాడేపల్లి, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** టీడీపీ ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో భారీ స్కాం జరిగిందంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆరోపిస్తుండడం తెలిసిందే. దీనిపై ఆయన సోషల్ మీడియా వేదికగా మరోసారి ధ్వజమెత్తారు. ఓ అభ్యర్థి విషయంలో జరిగింది సరైన, పారదర్శక విధానమేనా? అని ముఖ్యమంత్రి చంద్రబాబును నిలదీశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. జగన్ తన పోస్టులో పేర్కొన్న వివరాల ప్రకారం, ఒక అభ్యర్థికి 65 టెట్ మార్కులతో, ఏడు దశల వెరిఫికేషన్ తర్వాత ఉద్యోగం కేటాయించారు. అయితే, ఆ తర్వాత అదే అభ్యర్థి అనర్హుడని మిగతా .. 2లో..

ఏపీ టెట్-2026 జూన్ ఫలితాలు

# విడుదల చేసిన మంత్రి లోకేశ్

- ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) జూన్ 2026 ఫలితాలు విడుదల
- ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల్లో 51%, సాధారణ అభ్యర్థుల్లో 47 శాతం మంది ఉత్తీర్ణత
- అధికారిక వెబ్‌సైట్, వాట్సాప్ నంబర్ ద్వారా ఫలితాలను తెలుసుకునే అవకాశం
- ఉత్తీర్ణులైన వారికి శుభాకాంక్షలు, అర్హత సాధించని వారికి ధైర్యం చెప్పిన లోకేశ్



**అమరావతి, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు శుభవార్త. ఏపీ టెట్-2026 జూన్‌కు సంబంధించిన ఫలితాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదివారం విడుదల చేశారు. ఈ పరీక్షల్లో ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు 51 శాతం ఉత్తీర్ణత సాధించగా, సాధారణ అభ్యర్థులు 47 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ.. టెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులందరికీ, ముఖ్యంగా ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. "ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు తమ మిగతా .. 2లో..

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు హైటెక్ భద్రత

**శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు**
**కమ్యూనికేషన్ కోసం తొలిసారిగా జియో నెట్‌వర్క్ స్లైసింగ్ టెక్నాలజీ**



**తిరుమల, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు టీటీడీ ఈసారి భద్రత విషయంలో సాంకేతికతకు పెద్దపీట వేస్తోంది. లక్షలాదిగా తరలివచ్చే భక్తుల రద్దీని మిగతా .. 2లో..

సారీ చెప్పి ఉంటే

# కొండా సురేఖ పదవి నిలిచేది

కాంగ్రెస్‌ను వీడే ప్రసక్తే లేదు, రాహుల్ గాంధీనే తమ నాయకుడన్న మురళి



**వరంగల్, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించిన తర్వాత ఆమె భర్త, కాంగ్రెస్ సీనియర్ నేత కొండా మురళి తొలిసారిగా స్పందించారు. వరంగల్‌లో మిగతా .. 2లో..

గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజుతో

# టీడీపీ నేత చిన్న శ్రీను భేటీ



**గోవా, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజుతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. గోవాలో జరిగిన ఈ భేటీలో ఆయన కుమార్తె సిరి సహస్ర కూడా ఉన్నారు. గోవాలోని గవర్నర్ నివాసంలో జరిగిన ఈ సమావేశంలో అశోక్ గజపతిరాజు.. చిన్న శ్రీనుకు, ఆయన కుమార్తెకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిగతా .. 2లో..




2029 నాటికి ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో

# ఉమ్మడి పౌరస్మృతి : అమిత్‌షా



**సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి పౌరస్మృతి అంశంపై కేంద్రహోంమంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు చేశారు. 2029 నాటికి భాజపా నేతృత్వంలోని ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో యూసీసీని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ముంబయిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మతంతో సంబంధం లేకుండా పౌరులందరికీ వివాహం, విడాకులు, మిగతా .. 2లో..

# నా తప్పునకు మూల్యం చెల్లించుకుంటున్నా

**కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ**



**సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** ముంబయి రోడ్ల పరిస్థితి, ట్రాఫిక్ కష్టాలపై కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముంబయిలో ఇండో-అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ శనివారం నిర్వహించిన 22వ ఇండో-అమెరికన్ కార్పొరేట్ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమంలో మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

# ఆరోపణలు ఆపకపోతే ప్రజాగ్రహం తప్పదు

చెందిన ఓ ఎమ్మెల్సీ వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు తీవ్రంగా మందలించడం వైఎస్సార్‌సీపీకి తగిలిన గట్టి చెంపపెట్టు అని ఆయన వ్యాఖ్యానించారు. నోటిఫికేషన్ విడుదల నుంచి మెరిట్ జాబితాల ప్రకటన, ఫిర్యాదుల పరిష్కారం వరకు ప్రతి అంశాన్ని పబ్లిక్ డొమైన్‌లో ఉంచి నియామక ప్రక్రియను చేపట్టామని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల విషయంలో రోస్టర్, హారిజాంటల్ విధానాలను కచ్చితంగా పాటించామన్నారు. కనీస అవగాహన లేకుండా 'బ్రిడ్జ్' క్రీడపై వైఎస్సార్‌సీపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసం చేసిందని, ఇప్పుడు మంత్రి నారా లోకేశ్ మరో డీఎస్సీ నిర్వహిస్తామని ప్రకటించడంతో నిరుద్యోగుల్లో కొత్త ఆశలు చిగురించాయని దుర్గేశ్ పేర్కొన్నారు.

# పవన్ కల్యాణ్ అభినందన

చేపట్టాలని, సిబ్బంది పూర్తి స్థాయిలో కోలుకునే వరకు అటవీ ముఖ్య సంరక్షణాధికారి పర్యవేక్షించాలని ఆదేశించారు. అటవీ సంపదను దోచుకునే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

### డీఎస్సీ పోస్టింగ్‌లో అక్రమాలు జరిగాయంటూ

# జగన్ ఆరోపణలు

డీఈవో నిర్ధారించారని తెలిపారు. అలాంటప్పుడు ఆ ఏడు దశల వెరిఫికేషన్‌లో ఏం జరిగిందని ప్రశ్నించారు. తనకు ఉద్యోగం ఎలా వచ్చిందో తెలియదని అభ్యర్థే చెప్పిన విషయాన్ని కూడా జగన్ ప్రస్తావించారు. విమర్శలు వెల్లువెత్తిన తర్వాత, ఆ అభ్యర్థికి 2018 టెట్‌లో 77 మార్కులు వచ్చాయని అధికారులు చెప్పడంపై జగన్ సందేహాలు లేవనెత్తారు. ఆ మార్కులు ముందే ఉంటే, డీఈవో ఎందుకు అనర్హుడని ప్రకటించారని ప్రశ్నించారు. అంతేకాకుండా, ఆ 77 మార్కులు ఎస్‌జీటీ పోస్టుకు అవసరమైన పేపర్-1-ఎకు బదులుగా, స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన పేపర్-2-బీలో వచ్చాయని, అయినా ఎలా అర్హత కల్పించారని నిలదీశారు. 2018 టెట్ స్కోర్‌తోనే ఉద్యోగానికి అర్హత ఉంటే, ఆ అభ్యర్థి 2025లో మళ్లీ టెట్ ఎందుకు రాశారని జగన్ ప్రశ్నించారు. ఇన్ని మలుపుల తర్వాత ఈ నియామక ప్రక్రియను పారదర్శకంగా జరిగిందని చెప్పగలరా? అని అన్నారు. ఇది డీఎస్సీ స్కామ్‌ను ప్రోత్సహించడం కాదా? అని ప్రశ్నిస్తూ, దీనికి చంద్రబాబు నైతిక బాధ్యత వహించాలని జగన్ డిమాండ్ చేశారు.

### ఏపీ టెట్-2026 జూన్ ఫలితాలు

# విడుదల చేసిన మంత్రి లోకేశ్

అకడమిక్ నైపుణ్యాన్ని, నిబద్ధతను మరోసారి నిరూపించుకున్నారు. మీ కృషి, అంకితభావం ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి" అని ఆయన ప్రశంసించారు. అదే సమయంలో, ఈసారి అర్హత సాధించలేకపోయిన అభ్యర్థులు నిరాశ చెందవద్దని లోకేశ్ భరోసా ఇచ్చారు. "విజయం అనేది ఒక గమ్యం కాదు, అదొక ప్రయాణం. కాబట్టి పట్టుదలతో ప్రయత్నిస్తూనే ఉండండి" అని వారికి ధైర్యం చెప్పారు. లక్ష్యసాధన కోసం కృషి కొనసాగించాలని సూచించారు. టెట్ ఫలితాలను అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ **aptet.apcfss.in** ద్వారా తెలుసుకోవచ్చు. దీంతో పాటు, అభ్యర్థుల సౌలభ్యం కోసం 9552300009 అనే వాట్సాప్ నంబర్ ద్వారా కూడా ఫలితాలను పొందే సదుపాయాన్ని కల్పించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. అభ్యర్థులు తమ వివరాలను నమోదు చేసి ఫలితాలను సులభంగా చూసుకోవచ్చు. ఉపాధ్యాయ నియామకాలకు టెట్ అర్హత తప్పనిసరి కావడంతో ఈ ఫలితాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు హైటెక్ భద్రత

సమర్థంగా నియంత్రించడం, అత్యవసర సమయాల్లో కమ్యూనికేషన్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా చూడటం లక్ష్యంగా అధునాతన టెక్నాలజీలను ప్రవేశపెడుతోంది. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత కెమెరాలు, నెట్‌వర్క్ స్లైసింగ్ వంటి టెక్నాలజీలతో భద్రతా వ్యవస్థను మరింత పటిష్ఠం చేస్తోంది.

**తొలిసారిగా నెట్‌వర్క్ స్లైసింగ్ టెక్నాలజీ**

గరుడ సేవ వంటి ప్రధాన ఘట్టాల సమయంలో మాడ వీధులకు సుమారు 3.5 లక్షల మంది భక్తులు వస్తారని టీటీడీ అంచనా వేస్తోంది. ఇంత భారీ రద్దీ ఉన్నప్పుడు సాధారణ మొబైల్ నెట్‌వర్క్‌లు పనిచేయకపోవడం, వాకీటాకీల ఫ్రీక్వెన్సీలు ఓవర్‌ల్యాప్ కావడం వంటి సమస్యలు తలెత్తుతాయి. దీనిని అధిగమించేందుకు జియోతో కలిసి ప్రయోగాత్మకంగా 'నెట్‌వర్క్ వితిన్ ది నెట్‌వర్క్' పేరుతో నెట్‌వర్క్ స్లైసింగ్ టెక్నాలజీని అమలు చేస్తోంది. దీని కింద 30 అధునాతన కమ్యూనికేషన్ పరికరాలను ఏర్పాటు చేశారు. సాధారణ సిగ్నల్స్ జామ్ అయినా, ఈ పరికరాలు కమాండ్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానమై పనిచేస్తాయి. 11 కీలక సబ్-కంట్రోల్ పాయింట్ల వద్ద ఉన్నతాధికారులకు వీటిని అందించనున్నారు.

**రద్దీని అంచనా వేయనున్న ఏఐ కెమెరాలు**

గ్యాలరీల్లో భక్తుల రద్దీని కచ్చితంగా అంచనా వేసేందుకు ఈసారి తొలిసారిగా ఏఐ, సాఫ్ట్‌వేర్ ఆధారిత హెడ్ కౌంటింగ్ కెమెరాలను వినియోగిస్తున్నారు. ఇందుకోసం దాదాపు 200 కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్యాలరీలను గ్రిడ్లుగా విభజించి, ప్రతి గ్రిడ్‌లో ఉన్న భక్తుల సంఖ్యను ఈ కెమెరాలు రియల్ టైంలో లెక్కిస్తాయి. ఏదైనా గ్యాలరీ సామర్థ్యానికి మించి నిండిపోతే, వెంటనే అప్రమత్తమై భక్తులను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లించేందుకు ఇది దోహదపడుతుంది.

**తోపులాటల నివారణకు కొత్త ఎగ్జిట్ ప్లాన్**

గ్యాలరీల నుంచి భక్తులు ఒకేసారి బయటకు వచ్చే సమయంలో తోపులాటలు జరగకుండా ఈసారి దిశల వారీగా కొత్త ఎగ్జిట్ ప్లాన్‌ను అమలు చేస్తున్నారు. ఏ మాడ వీధిలో ఉన్న భక్తులు అదే దిశలో బయటకు వెళ్లేలా మార్గాలను నిర్దేశించారు. దక్షిణ మాడ వీధిలోని భక్తుల కోసం ఎస్-3 గేట్ వద్ద ప్రత్యేక ర్యాంప్ ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి వారు నేరుగా ఆర్టీసీ బస్సుల్లో తిరుపతి లేదా తిరుమల బస్టాండ్‌కు చేరుకోవచ్చు. మొత్తం మీద సుమారు 3,000 సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. అలిపిరి టోల్‌గేట్, నడక మార్గాల వద్ద ఫేషియల్ రికగ్నిషన్, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలను అమర్చారు. విజిలెన్స్, పోలీసు సిబ్బంది కలిపి 5,300 మందితో పటిష్ఠ బందోబస్తు నిర్వహిస్తున్నారు. తిరుమలలో 4,600 వాహనాలకు మాత్రమే పార్కింగ్ సౌకర్యం ఉండటంతో ఆ పరిమితి దాటితే తిరుపతిలోని ఏడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యామ్నాయ పార్కింగ్ స్థలాలకు వాహనాలను మళ్లిస్తారు.

### సారీ చెప్పి ఉంటే

# కొండా సురేఖ పదవి నిలిచేది

కాంగ్రెస్ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాము పార్టీ మారుతున్నామంటూ వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. పదవి కోసం ఆత్మగౌరవాన్ని వదులుకోబోమని, కాంగ్రెస్‌ను వీడే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. "ఒక్కసారి సారీ చెబితే చాలని నాయకులు సురేఖతో అన్నారు. కానీ, పదవి ఉంటే ఉండనీ, పోతే పోనీ, క్షమాపణ మాత్రం చెప్పనని సురేఖ కరాఖండిగా చెప్పింది" అని మురళి ఆనాటి పరిణామాలను వివరించారు. పదవులు ఈరోజు వచ్చి రేపు పోతాయని, కానీ కృతజ్ఞత తమ రక్తంలో, కుటుంబంలో ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని, తమ విధేయత కాంగ్రెస్ పార్టీకేనని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ వల్లే సురేఖకు ఎమ్మెల్యేగా గెలిచే అవకాశం వచ్చిందని, ఆయన్ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని కొండా మురళి ప్రకటించారు. "వచ్చే ఎన్నికల్లో గెలుపు గుర్రాలకు మేమే టికెట్లు ఇస్తాం" అంటూ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి, మహేశ్ గౌడ్ వంటి నేతలు కూడా ఎన్నో పోరాటాలు చేసి పైకి వచ్చారని గుర్తుచేశారు. త్వరలో జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో చురుగ్గా పాల్గొంటామని తెలిపారు. ఈ సందర్భంగా కొండా మురళి భావోద్వేగానికి గురయ్యారు. "నా శరీరంలో నాలుగు బుల్లెట్లు ఉన్నాయి, అయినా ఇంకా బతికే ఉన్నాను" అని అన్నారు. తానూ, సురేఖ ఒకే మాటపై ఉంటామని, అయితే తమ కుమార్తె రాజకీయ భవిష్యత్తు ఆమె ఇష్టమని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలతో కొండా దంపతులు కాంగ్రెస్‌లోనే కొనసాగుతారని స్పష్టత వచ్చినట్లయింది.

### గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజుతో

# టీడీపీ నేత చిన్న శ్రీను భేటీ

టీడీపీ ఎమ్మెల్యే అదితి గజపతిరాజు కూడా వారితో పాటు ఉండి, చిన్న శ్రీను కుటుంబానికి ఆతిథ్యం ఇచ్చారు. సమావేశం అనంతరం చిన్న శ్రీను మాట్లాడుతూ.. టీడీపీ అధినేత చంద్రబాబు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ఆదేశాలను, అలాగే అశోక్ గజపతిరాజు వంటి పెద్దల సూచనలను తాను తు.చ. తప్పకుండా పాటిస్తానని స్పష్టం చేశారు. కేవలం ఆయన ఆశీస్సులు, మార్గనిర్దేశం కోసమే ప్రత్యేకంగా కలిసినట్లు వివరించారు. కాగా, వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణకు మేనల్లుడైన చిన్న శ్రీను, ఇటీవల వైసీపీకి రాజీనామా చేసి తన కుమార్తె సిరి సహస్రతో కలిసి టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. ఉండవల్లిలో చంద్రబాబు వారికి పార్టీ కండువా కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో విజయనగరం జిల్లాకు చెందిన సీనియర్ నేత అశోక్ గజపతి రాజుతో చిన్న శ్రీను భేటీకి రాజకీయంగా ప్రాధాన్యం ఏర్పడింది.

### 2029 నాటికి ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో

# ఉమ్మడి పౌరస్మృతి : అమిత్‌షా

వారసత్వం, దత్తత వంటి వ్యక్తిగత విషయాల్లో ఒకే రకమైన చట్టాన్ని వర్తింపజేసేందుకు ఉద్దేశించిన ఉమ్మడి పౌరస్మృతిని ఇప్పటికే పలు రాష్ట్రాల్లో అమల్లోకి తీసుకొచ్చామని అమిత్‌షా చెప్పారు. 2029 నాటికి 21 ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో అమల్లోకి తెస్తామని ధీమా వ్యక్తం చేశారు. దేశ భద్రత విషయంలో రాజీ పడేది లేదని ఈ సందర్భంగా అమిత్‌షా పేర్కొన్నారు. సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదం పట్ల ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశామన్నారు. 2014కు ముందు అవినీతి, వారసత్వ రాజకీయ యుగం రాజ్యమేలాయన్నారు. భాజపా దాన్ని పూర్తిగా మార్చివేసి, దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తోందని గుర్తుచేశారు. ఐదు బలహీన ఆర్థిక వ్యవస్థల జాబితా నుంచి దేశాన్ని ఐదు అగ్ర దేశాల జాబితాలోకి చేర్చామని చెప్పారు. ఈ సందర్భంగా ఈ ఏడాది తొలి త్రైమాసికంలో నమోదైన 7.8% జీడీపీ వృద్ధిని ప్రస్తావించారు. దేశ అంతర్గత భద్రతకు సవాళ్లు విసురుతూ వస్తున్న ఆర్టికల్ 370, నక్సలిజం, ఈశాన్య రాష్ట్రాల్లో అశాంతి వంటి సమస్యలను తమ ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొందని తెలిపారు. ప్రజాసేవలో ప్రధాని మోదీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా 'సేవా సంకల్ప్ అభియాన్'ను చేపట్టనున్నట్లు అమిత్ షా పేర్కొన్నారు.

# నా తప్పునకు మూల్యం చెల్లించుకుంటున్నా

గడ్కరీ పాల్గొన్నారు. సమావేశానికి గంట ఆలస్యంగా వచ్చినందుకు అక్కడి వారికి క్షమాపణలు చెప్పారు. తాము ముందుగానే బయల్దేరినప్పటికీ.. ట్రాఫిక్ సమస్యల వల్ల ఆలస్యమయ్యిందన్నారు. తన తప్పునకు మూల్యం చెల్లించుకుంటున్నానని పేర్కొనడంతో కార్యక్రమంలో నవ్వులు విరిశాయి. 'ఈ కార్యక్రమానికి గంట ఆలస్యంగా వచ్చాను. ఎందుకంటే నేను వర్లీ ప్రాంతం నుంచి ఈ హోటల్‌కు వచ్చేటప్పుడు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయాను. నిజానికి నేను చేసిన తప్పునకు మూల్యం చెల్లిస్తున్నాను. ఎందుకంటే 1995–2000 మధ్య నేను మహారాష్ట్ర మంత్రిగా పనిచేసినప్పుడు 55 ఫ్లైఓవర్లు, బాంద్రా–వర్లీ సీ లింక్, ముంబయి–పుణె ఎక్స్‌ప్రెస్‌వేలను నిర్మించే అవకాశం వచ్చింది. కానీ, ఆ సమయంలో సరైన సాంకేతికత అందుబాటులో లేనందున వాటిని చేపట్టలేకపోయాం. నగరంలో ట్రాఫిక్ రద్దీ పెరిగేకొద్దీ.. దశాబ్దాల క్రితం రూపొందించిన మౌలిక సదుపాయాలు ఇబ్బందికరంగా మారుతున్నాయి' అని గడ్కరీ పేర్కొన్నారు. భారత్–అమెరికా మధ్య కుదిరిన సాంకేతిక సహకారంతో దేశం ఎదుర్కొంటున్న అనేక అభివృద్ధి సవాళ్లు పరిష్కారమవుతాయని గడ్కరీ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి, పాత ఫ్లైఓవర్లు మార్చడం, అధునాతన నిర్మాణ సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం కేవలం సంప్రదాయ డిజైన్లపైనే ఆధారపడకుండా.. కొత్త సాంకేతికత ఆధారిత నిర్మాణాలతో భర్తీ చేయాలని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు సలహా ఇచ్చినట్లు తెలిపారు.

**భారత్ సామర్థ్యాలు.. అమెరికా వనరులు**

పుణెలో రూ.50వేల కోట్ల విలువైన ప్రతిపాదిత మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్‌ను ప్రస్తావిస్తూ.. ఒకే సెట్ పిల్లర్లపై అనేక స్థాయిల ఫ్లైఓవర్లను నిర్మించడానికి మలేషియా సాంకేతికతను అవలంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సాంకేతికతతో అదే ఫ్లైఓవర్‌పై మెట్రో కారిడార్ సైతం ఏర్పాటు చేయడానికి వీలుంటుందన్నారు. ఇటువంటి బహుళ-స్థాయి మౌలిక సదుపాయాలు నగరాల్లో పెరుగుతున్న రద్దీ, రవాణా అవసరాలకు మెరుగైన పరిష్కారాన్ని అందించగలవన్నారు. భారత్ సామర్థ్యాలను అమెరికా వనరులు, సాంకేతిక నైపుణ్యంతో మేళవించి దేశంలోని వివిధ రంగాలను మరింత అభివృద్ధి చేయొచ్చన్నారు.

# జగన్ పాదయాత్ర.. వైసీపీకి పాత రోజులు వచ్చేనా?

2024 ఎన్నికల ఓటమి తర్వాత ముఖ్యంగా సంక్షేమాన్ని భారీగా అమలు చేశామని చెప్పిన తర్వాత కూడా.. వైసీపీని ప్రజలు 11 స్థానాలకు పరిమితం చేశారు. వైసీపీ అధినేత జగన్ 2027 సెప్టెంబరు లేదా అక్టోబరులో పాదయాత్ర చేస్తానని ప్రకటించిన దరమిలా.. ఈ పాదయా త్రతో వైసీపీకి పునర్వైభవం వస్తుందా అనేది ప్రస్తుతం రాజకీయ వర్గాల్లోనే కాదు.. వైసీపీ నాయకుల్లోనూ చర్చ జరుగుతోంది. వచ్చే ఏడాది రాష్ట్రవ్యాప్తంగా -పాదయాత్ర 2.0-ను నిర్వహించనున్నట్లు జగన్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. ఈ పాదయాత్ర ద్వారా.. తన ఇమేజ్‌ను పెంచుకోవడంతోపాటు.. వచ్చే ఎన్నికల్లో కూటమిని ఓడించి.. తాను అధికారంలోకి రావాలన్నది ఆయన పెట్టుకున్న ప్రధాన లక్ష్యం.

**సానుకూలతలు..**

2024 ఎన్నికల ఓటమి తర్వాత ముఖ్యంగా సంక్షేమాన్ని భారీగా అమలు చేశామని చెప్పిన తర్వాత కూడా.. వైసీపీని ప్రజలు 11 స్థానాలకు పరిమితం చేశారు. దీంతో కేడర్ సహా నాయకులు నిరాశలో కూరుకుపోయారు. దీంతో జగన్ పాదయాత్ర నాయకుల్లో కొంత మేరకు జోష్ నింపుతుందని పార్టీ భావిస్తోంది. అయితే.. ఇప్పటికే పలు జిల్లాల్లోకీలక నాయకులు పార్టీ కాడి పడేసిన నేపథ్యంలో ఉన్న నాయకులకు కొత్తవారు తోడవుతారా? లేదా? అనేది చూడాలి. ఇక, ఈ యాత్ర ద్వారా కూటమి ప్రభుత్వ విధానాలు, హామీల వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించడం ద్వారా.. వైసీపీ పాలనను తిరిగి తెచ్చేందుకు జగన్ ప్రయత్నించే అవకాశం ఉంది.

**ఒకసారి చేస్తే..**

నిజానికి పాదయాత్రలు ఒక్కసారిఫలిస్తాయి. పదే పదే చేస్తే.. ప్రజలు ఏమేరకు విశ్వసిస్తారన్నది ప్రశ్నార్థకమే. గతంలో 2018–19 మధ్య జగన్ పాదయాత్ర చేశారు. ఒక్క ఛాన్స్ అన్నారు. అప్పట్లో ప్రజలు విశ్వసించారు. మరి ఆ తర్వాత ఐదేళ్ల పాలన చూశాకే కదా.. 11 స్థానాలకు పరిమితం చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా చేపట్టే పాదయాత్రపై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చన్న వాదన కూడా వినిపిస్తోంది. అయతే.. గతంలో ప్రజాసంకల్ప యాత్ర ద్వారా జగన్ ప్రజలకు దగ్గరై అధికారంలోకి వచ్చారనే నమ్మకం పార్టీ క్యాడర్‌లో ఉంది. అదే ఇప్పుడు కూడా తమకు కలిసి వస్తుందన్న అంచనాలు వేసుకుంటోంది.



**ప్రతికూలాలు...**

వైసీపీ అధినేత జగన్ గత పాలనకు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులకు వ్యత్యాసం ఉంంది. కేవలం పాదయాత్రతోనే ప్రజల మైండ్‌సెట్ మారుతుందా అనేది చెప్పలేని పరిస్థితి నెలకొంది. 2027లో యాత్ర ప్రారంభించి 2029 నాటికి ప్రజల్లో నిరంతరం ఉండాలనే వ్యూహం ఉన్నప్పటికీ, అప్పటి వరకు కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకతను ఏ స్థాయిలో నిలకడగా కొనసాగిస్తారనేది కీలకం. అదేసమయంలో జగన్ ఇచ్చిన సంక్షేమంతోపాటు.. అభివృద్ధి, ఉపాధికల్పన, ఉద్యోగాలు వంటివాటికి కూటమి సర్కారు ప్రాదాన్యం ఇస్తోంది. ఈ నేపథ్యంలో పాదయాత్ర ఏమేరకు సక్సెస్ అవుతుందన్నది.. పార్టీ పునర్వైభవాన్ని తెస్తుందా లేదా అనేది వేచి చూడాలి. మరోవైపు కూటమి పక్షాలు రోజు రోజుకు మరింత బలోపేతం అవుతుండడం గమనార్హం.

# జెలెన్‌స్కీతో పుతిన్ చర్చలు అసాధ్యం: క్రెమ్లిన్

**సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ముగింపు కోసం అమెరికా మధ్యవర్తిత్వంతో ఇరుదేశాల ప్రతినిధుల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో త్వరలో మియామిలో జరగనున్న జీ20 సదస్సు (+20)లో జెలెన్‌స్కీ-పుతిన్ నేరుగా చర్చల్లో పాల్గొననున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీనిపై రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పందిస్తూ.. అవన్నీ తప్పుడు వార్తలని కొట్టిపడేశారు. ఇరువురి మధ్య ప్రత్యక్ష చర్చలు జరగడం అసాధ్యమని పేర్కొన్నారు. ఒకవేళ జెలెన్‌స్కీ.. పుతిన్‌ను నేరుగా కలవాలంటే మాస్కోకు రావాలని పునరుద్ఘాటించారు. తమ దేశంలో కాకుండా మరే ప్రదేశంలోనూ చర్చలు నిర్వహించడానికి తాము అంగీకరించబోమన్నారు. అమెరికా వేదికగా డిసెంబర్‌లో జరగనున్న జీ20 శిఖరాగ్ర సమావేశానికి పుతిన్ హాజరవుతారా లేదా అనే విషయంపైనా ఎటువంటి అధికారిక సమాచారం లేదు. ఈ విషయంపై శనివారం జెలెన్‌స్కీ మాట్లాడుతూ.. జీ20 సమయంలో అమెరికా తనను, పుతిన్‌ను ఆహ్వానిస్తే రష్యా అధ్యక్షుడితో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. యుద్ధం విషయంలో మాస్కో ఏమనుకుంటుందన్నదే ముఖ్యమన్నారు. అదే సమయంలో గతేడాదితో పోలిస్తే.. ప్రస్తుతం తాము మరింత బలంగా రష్యా సేనలను ఎదుర్కొంటున్నామన్నారు

# ఎడిటర్ వాయిస్

## అరడజన్ మేయర్లు మిత్ర పక్షాలకేనా... 16న తొలి సిటింగ్?

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు కౌంట్ డౌన్ మొదలైంది. అక్టోబర్ 3 లేదా 4వ తేదీన కార్పోరేషన్లు, మునిసిపాలిటీలు, నగర పాలికలకు సంబంధించిన ఎన్నికల కోసం నోటిఫికేషన్ విడుదల చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధంగా ఉందని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కూటమిలో కూడా వేడి పుడుతోంది. ఇప్పటిదాకా మూడు పార్టీల అధినేతల భేటీ అయితే జరగలేదు. దానికి కారణం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కేరళంలో ప్రకృతి వైద్యం తీసుకుంటున్నారు. ఆయన త్వరలో ఏపీకి వస్తున్నారు అని అంటున్నారు. దాంతో కూటమి పార్టీల మధ్య మొదటి మీటింగ్ ఈ నెల 16న జరుగుతుంది అని అంటున్నారు. ఈ భేటీలో టీడీపీ నుంచి చంద్రబాబు, జనసేన నుంచి పవన్ కళ్యాణ్, బీజేపీ నుంచి పీవీఎన్ మాధవ్ పాల్గొంటారని భోగట్టా.

**ఎక్కువ సీట్లు కోసం :** ఈ భేటీ అయితే రాజకీయంగా కూడా ఆసక్తికరంగా ఉంది. ఎందుకంటే 2024 ఎన్నికల్లో మాదిరిగా ఈసారి పొత్తులు సాఫీగా కుదురుతాయా అన్నదే చూడాలని అంటున్నారు. కొత్త ఫార్ములాతో 30 శాతం సీట్లు కావాలని జనసేన డిమాండ్ చేస్తోంది. ఇక బీజేపీ విషయం తీసుకుంటే తాము ప్రాతినిధ్యం వహిస్తున్న ఎనిమిది అసెంబ్లీ సీట్లలో ఆత్యధికం స్థానిక సీట్లు తమకే కేటాయించాలని పట్టుబడుతోంది. అంతే కాదు కీలకమైన మేయర్లు జెడ్పీ పీఠాలలో కూడా తగిన వాటా కావాలని కోరనుంది అంటున్నారు. దీంతో పాటు మునిసిపల్ చైర్మన్ పోస్టులలో కూడా బీజేపీ జనసేన తమ వాటాను డిమాండ్ చేయనున్నాయి. దాంతో ఈ భేటీలో ఏమి జరుగుతుంది అన్నదే అంతా నిశితంగా చూస్తున్నారు.

**కీలక మేయర్ పీఠాలతో :** ఇక మరో విషయం కూడా ప్రచారంలో ఉంది. విశాఖ రాజమండ్రి మేయర్ పీఠాలను తమ పార్టీకి కేటాయించాలని బీజేపీ కోరనుంది అంటున్నారు. అలాగే విజయవాడ,తిరుపతి, కాకినాడ, ఒంగోలు కార్పోరేషన్ మేయర్ పీఠాలు తమకు వదిలేయాలని జనసేన నుంచి డిమాండ్ వస్తోంది. అంటే ఏపీలో మూడు కీలక ప్రాంతాలలో ఉన్న మూడు ముఖ్యమైన కార్పోరేషన్లు మిత్ర పక్షాలకే ఇస్తే పెద్ద పార్టీ అయితే టీడీపీ సంగతి ఏమిటి అన్నది కూడా ఉంది. ఏపీలో విశాఖ పెద్దది, ఆ తరువాత విజయవాడ ఉంది, తిరుపతి కూడా కీలకంగా ఉంది. దాంతో ఈ మూడూ మిత్రులు కోరితే టీడీపీ ఇస్తుందా అన్నది కూడా సందేహంగా ఉంది.

**మూడు పార్టీలలోనూ :** స్థానిక సంస్థలలో తమ క్యాడర్ ని కాపాడుకోవాలని మిత్ర పక్షాలు చెబుతూంటే టీడీపీది అదే సమస్య కదా అని అంటున్నారు. ఇప్పటికే తాము 2024 ఎన్నికల్లో సీట్లు త్యాగాలు చేశామని ఇపుడైనా తమకు చాన్స్ ఇవ్వకపోతే ఎలా అన్నది టీడీపీ తమ్ముళ్ల మాటగా ఉంది. పైగా తమకు బలం ఉంది అని మిత్రులు అనవచ్చు కానీ వారి కంటే ఎక్కువ బలం క్షేత్ర స్థాయిలో టీడీపీకి ఉంది కదా అని గుర్తు చేస్తున్నారు దాంతో ఈ సీట్ల పంచాయతీ ఎలా ఒక కొలిక్కి వస్తుంది అన్నది మాత్రం చూడాలనే అంటున్నారు.

**జెడ్పీ పీఠాలు సైతం :** మరో వైపు చూస్తే జనసేన 21 సీట్లలో గెలిచింది. బీజేపీ 8 సీట్లలో గెలిచింది. అలా ముప్పయి దాకా అసెంబ్లీ నియోజకవర్గాలలో మిత్ర పక్షాలకే అధిక ప్రాధాన్యత ఇస్తూ వారికే వదిలేయాలంటే దానికి తమ్ముళ్ళు ససరేమిరా అంటారని చెబుతున్నారు. అదే విధంగా జనసేన అయితే గోదవారి జిల్లాలలో రెండు జెడ్పీ పీఠాలు,. అలాగే ఉత్తరాంధ్రాలో ఒకటి, తిరుపతి అన్నమయ్య జిల్లాలలో మరో రెండూ వంతున కోరుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. బీజేపీ కూడా జిల్లా పరిషత్ చైర్మన్లు తమకు సైతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది.

**ఐక్యతతోనే అంతా :** అయితే ఎవరికి ఎన్ని సీట్లు అన్నది ఒక ఎత్తు అయితే అంతా కలసి 2024 నాటి ఐక్యతను కొనసాగించాలన్నదే ప్రధాన అజెండాగా చేసుకుని ఈ చర్చలు సాగుతాయని అంటున్నారు. ఆ విధంగా విశాలమైన ప్రయోజనాల కోసం ఆలోచిస్తేనే తప్ప సీట్ల తకరారుకు సరైన పరిష్కారం దక్కదని అంటున్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైమ్ వాయిస్

## కలువ పువ్వులకు వెళ్లి ఇద్దరు యువకులు మృతి

– శోక సముద్రంలో పశ్చిమ గోనగూడెం



**కోరుకొండ, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండలోని పశ్చిమగోనగూడెం గ్రామానికి చెందిన ఇరువురు యువకులు వినాయక చవితి సందర్భంగా కలువ పువ్వుల కోసం వెళ్ల పువ్వులు కోస్తుండగా ప్రమాదవశాస్తు నీటిలో మునిగి ఇరువురు యువకులు మృతి చెందినట్లు కోరుకొండ ఎస్సై శివాజీ తెలిపారు. ఆదివారం ఎస్సై శివాజీ కథనం ప్రకారం పశ్చిమ గోనగూడెం గ్రామానికి చెందిన సోడాదాసి వీరబాబు(35), గోనిపాటి శివ(36) ఇరువురు కోరుకొండ కృష్ణమాచార్యులు చెరువులో కలువ పువ్వులు కోస్తుండగా ప్రమాదవశాస్తూ నీటిలో మునిగి మృతి చెందారని తెలిపారు. మృతదేహాలకు వీఆర్వోలు దుర్గారావు, సూర్య కుమారి ఆధ్వర్యంలో పంచనామ నిర్వహించి, మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు నమోదు చేసి, మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించమన్నారు. మృతుడు వీరబాబుకి భార్య ఉందన్నారు. మరో మృతుడు శివకి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారన్నారు. రెక్కాడితే కానీ డొక్కడాని నిరుపేద కుటుంబాలలో కుటుంబ యజమానులు చనిపోవడంతో, ఆ కుటుంబాలు వీధిన పడ్డాయి. ఇద్దరు ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

## 'పార్టీ కోసం అప్పులు చేసి తీర్చలేకపోయా' - నా కుటుంబాన్ని ఆదుకోండి..

### వాట్సప్‌లో లేఖ రాసి భారాస ఎండపల్లి మండల అధ్యక్షుడి బలవన్మరణం



**వెల్గటూరు, న్యూస్‌టుడే:** 'సర్పంచిగా, పార్టీ కార్యక్రమాల కోసం చేసిన అప్పు తీర్చలేకపోయా.. నా కుటుంబాన్ని ఆదుకోవాలి' అని వాట్సప్‌లో లేఖ రాసి భారాస మండలస్థాయి నాయకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో జరిగింది. వెల్గటూరు పోలీసులు తెలిపిన ప్రకారం... గుల్లకోట గ్రామానికి చెందిన సింహాచలం జగన్(48)... 2013లో సర్పంచిగా ఎన్నికయ్యారు. 2019–22 వరకు వెల్గటూరు మండలశాఖ భారాస ప్రధాన కార్యదర్శిగా, కొత్తగా ఏర్పడిన ఎండపల్లి మండలానికి అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆయన వాట్సప్‌లో లేఖ రాసి నాయకులకు పంపించి శనివారం తెల్లవారుజామున ఉరివేసుకున్నారు. లేఖలో 'నా సర్పంచి పదవి ముగిసే సరికి ఉన్న రూ.4 లక్షల అప్పుతోపాటు 2019–22 వరకు భారాస మండల శాఖల బాధ్యతలతో నెలకు రూ.30–35 వేలు వరకు వెచ్చించడంతో నాలుగేళ్లలో వడ్డీతో సహా రూ.14 లక్షలు అప్పు అయింది. సర్పంచిగా ఉన్నప్పుడు డ్రైనేజీ, అంగన్వాడీ స్కూల్ బిల్లు రూ.2.80 లక్షలు ఇప్పటికీ తీసుకోలేదు. నా భార్య, పిల్లల కోసం ఏనాడూ ఏమీ చేయలేదు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సార్ ఎందరికో ఎన్నో చేశారు. కేసీఆర్, కేటీఆర్‌కు చెప్పి నా భార్యా పిల్లలను ఆదుకోండి' అని వేడుకున్నారు.

## "నేను లేనప్పుడు.. నా భర్తను చంపేయ్"

### నాగర్ కర్నూల్‌లో హత్య కేసును ఛేదించిన పోలీసులు



**నాగర్‌కర్నూల్, విశ్వం వాయిస్ న్యూస్ :** నాగర్‌కర్నూల్‌లో హోటల్ నిర్వాహకుడు కరీమ్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. స్థానిక రామ్‌నగర్ కాలనీలోని తన ఇంట్లో కరీమ్ ఈ నెల 10న అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. కరీమ్‌ను ప్రియుడితో కలిసి భార్య సలీమా హత్య చేసినట్లు గుర్తించారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. తమ్ముడు వరసయ్యే గౌస్ పాషాను కరీమ్ తన హోటల్‌లో పనికి పెట్టుకున్నాడు. ఈ క్రమంలో సలీమా అతడితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. భర్తను అడ్డుతొలగించుకోవాలని భావించిన సలీమా.. తనపై అనుమానం రాకుండా తాను ఇంట్లో లేనప్పుడు చంపాలని గౌస్ పాషాకు చెప్పింది. హత్య కుట్రలో భాగంగా సలీమా.. ఈ నెల 9న నెల్లూరు దర్గాకు వెళ్లింది. ఆమె ఇచ్చిన సమాచారం మేరకు.. ఇంట్లో ఒంటరిగా ఉన్న కరీమ్‌ను కత్తితో పొడిచి గౌస్‌పాషా హత్య చేశాడు.

### యువతులతో ఏకాంత వీడియోలే

## అతని ప్రాణం తీశాయి



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ సాంబ మూర్తి నగర్‌లో ఈనెల 2న జరిగిన గిరిధర్ హత్య కేసును త్రీటౌన్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నిందితులు పాలేపు వివేక్, ఏలూరి రామకృష్ణను అరెస్టు చేసి.. వారి నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, కత్తి, పెన్‌డ్రైవ్ స్వాధీనం చేసుకున్నట్లు కాకినాడ ఏఎస్పీ మహంతి కిశోర్ కుమార్ తెలిపారు. గిరిధర్ వద్ద.. కొందరు యువతులతో ఏకాంతంగా ఉన్న వీడియోలు ఉన్నాయి. మద్యం మత్తులో ఆ వీడియోలను ఆయన తన స్నేహితులకు చూపించాడు. వీడియోలను యువతులు, వారి తల్లిదండ్రులకు చూపించి బ్లాక్‌మెయిల్ చేయాలనే ఉద్దేశంతో.. వాటిని తమకు ఇవ్వాలని గిరిధర్‌ను స్నేహితులు కోరారు. ఈ విషయంలో వారు ఘర్షణకు దిగారు. ఈ క్రమంలో వివేక్, రామకృష్ణ ఇద్దరూ కలిసి కత్తితో దాడి చేసి గిరిధర్‌ను దారుణంగా హత్య చేసినట్లు ఏఎస్పీ వివరించారు.



# విశ్వం వాయిస్

అవినీతిపై - అక్షర సమరం...

VISWAMVOICE TELUGU DAILY

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్లు




సోమవారం, 14 సెప్టెంబర్, 2026

4

www.viswamvoice.com

సత్యం • సమగ్రం • సమాజ బాధ్యత

www.viswamvoice.com


# పుష్కరాల భద్రతకు పటిష్ఠ ప్రణాళికలు



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** రానున్న గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్మాత్మకంగా నిర్వహించేందుకు పోలీసుశాఖ ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని రాష్ట్ర పోలీసు డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాజమహేంద్రవరంలోని మంజీరా హోటల్‌లో పుష్కరాల ఏర్పాట్లపై పోలీసు, ఇతర శాఖల అధికారులతో డీజీపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ జిల్లాలోని భౌగోళిక పరిస్థితులు, పుష్కరాల సమయంలో ఏర్పడే రద్దీ, పుష్కర ఘాట్లు, రహదారులపై రద్దీ, పోలీసుశాఖ చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లను డీజీపీకి వివరించారు. పుష్కరాల నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని డీజీపీ సూచించారు. గృహనిర్మాణ మండలి అధికారులతో సమన్వయం చేసుకుని 2027 ఫిబ్రవరిలోగా పోలీసు కమాండ్ నియంత్రణ భవన నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసేందుకు పలు ఉమ్మడి కార్యాచరణ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించేందుకు సూక్ష్మ బృందాలను ఏర్పాటు చేసి, వాటికి అవసరమైన సాంకేతిక పరికరాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ బృందాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని, వారానికి ఒకసారి సమీక్ష నిర్వహించి పురోగతిని అంచనా వేయాలని చెప్పారు. అవసరమైన సూచనలు, మార్గదర్శకాలను ఎప్పటికప్పుడు అందించాలన్నారు. పుష్కరాల సమయంలో సీసీ కెమెరాలు, డ్రోన్లు, క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా అందే సమాచారాన్ని తక్షణమే కమాండ్ నియంత్రణ కేంద్రానికి చేరేలా సమర్థవంతమైన సమాచార వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# పుష్కర ఘాట్‌లో 'శ్రీ నందీశ్వర నారికేళ గణపతి'

## 9,999 కొబ్బరి బొండాలతో గణేష్ అలంకరణ : రాజమహేంద్రవరం గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు వెల్లడి



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో 17వ వార్షిక గణేష్ ఉత్సవాల్లో భాగంగా పుష్కరఘాట్ వద్ద ఈ ఏడాది9,999 కొబ్బరి బొండాలతో 'శ్రీ నందీశ్వర నారికేళ గణపతి'ని ప్రతి ష్ఠిస్తున్నట్లు ఉత్సవ కమి టీ ప్రతినిధి జక్కంపూడి విజయలక్ష్మి ప్రకటించా రు.ఆదివారం పుష్కర ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో మాట్లాడారు. 2010లో జక్కంపూడి రామ్మోహన్ రావు వ్యవ స్థాపకునిగా రాజమహేం ద్రి గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటయిందన్నారు అప్పటి నుంచి ప్రతి ఏడా ది విభిన్నరీతిలో పర్యావ రణహిత గణపతి విగ్రహా లను ఏర్పాటు చేస్తున్న ట్లు తెలిపారు. సందర్భంగా విజయ లక్ష్మి మాట్లాడుతూ వర్షా భావ పరిస్థితులతో రైతు లు ఇబ్బందులు ఎదు ర్కొంటున్న నేపథ్యంలో రైతు సంక్షేమాన్ని కాంక్షి స్తూ ఈ రూపాన్ని ఎంపిక చేసినట్లు చెప్పారు. రైతు బాగుంటేనే దేశం సుభిక్షం గా ఉంటుందని, పాడిపం టలతో వర్ధిల్లాలని ఆకాం క్షించారు.కొబ్బరికాయకు పురాణా ల్లో ఉన్న ప్రత్యేక తను దృష్టిలో ఉంచుకుని ఈ గణపతి రూపాన్ని రూపొందిస్తున్నట్లు విజ యలక్ష్మి వివరించారు. కొబ్బరికాయపై ఉన్న మూడు గుర్తులు త్రినేత్రా లకు, త్రిమూర్తి స్వరూ పానికి ప్రతీకలుగా భావి స్తారని తెలిపారు. కొబ్బరి పెంకు అహంకారానికి, లోపలి జలం ఆనందా నికి, తెల్లటి కొబ్బరి స్వచ్ఛ తకు, నిశ్చలతకు ప్రతీక లుగా భావించవచ్చన్నా రు.అహంకారాన్ని విడిచి పెట్టి స్వచ్ఛంగా, ఆనందం గా జీవించాలనే సందేశం ఇందులో ఉందని చెప్పా రు.నందీశ్వరుడు పశు జాతికి ప్రతీక కావడంతో పాడిపంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలనే ఆకాంక్షతో ఈ రూపాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. చల్లా శంకరరావు మాట్లాడుతూ హిందువులు ఎక్కడ ఉన్నా,ఏ పూజా కార్యక్రమం చేపట్టినా ముందుగా వినాయకు డిని పూజించడం ఆన వాయితీ అన్నారు. స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్ రావు స్థాపించిన రాజమహేంద్రి గణేష్ ఉత్సవకమిటీలో బాధ్యత వహించడం తన అదృష్టమన్నారు. ప్రతి రోజూ అయ్యప్ప ఆల యం నుంచి వివిధ రకాల ప్రసాదాలను తీసుకొచ్చి భక్తులకు పంపిణీ చేస్తా మని తెలిపారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బైర్రాజు ప్రసాదరాజు మాట్లాడుతూ హైదరాబా ద్‌లో నిర్వహించే గణేష్ ఉత్సవాల స్ఫూర్తితో జక్కంపూడి రామ్మోహన్ రావు సంకల్పంతో రాజ మహేంద్రిలో ఈ ఉత్సవ కమిటీ ఏర్పాటైందన్నారు. పర్యావరణహితంగా విభి న్న రూపాల్లో గణపతి విగ్ర హాలను ఏర్పాటు చేస్తూ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలి పారు.భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో కొమ్ముల సాయి, మంతెన కేశవ రాజు, వక్కపాటి మురళి, వాకచర్ల కృష్ణ,మానే దొర బాబు తదితరులు పాల్గొ న్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** కడియపులంక: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని శ్రీ విశ్వేశ్వర హైటెక్ నర్సరీ అధినేత నక్కా కాశి, సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ రైతుల సంఘం అధ్యక్షుడు బొరుసు సుబ్బారాయుడు, రాష్ట్ర ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. వినాయక చవితి సందర్భంగా కడియం మండలం కడియపులంక గ్రామదేవత ముసలమ్మ అమ్మవారి ఆలయం వద్ద మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలకు దేశవ్యాప్తంగా ప్రజలు సిద్ధమవుతున్నారని తెలిపారు. పండుగలు, సంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై కూడా శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. మట్టి గణపతి ప్రతిమలను పూజించడం శ్రేష్ఠమని పేర్కొన్నారు. రసాయన రంగులతో తయారు చేసిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను వినియోగించాలని సూచించారు. హిందూ సంప్రదాయాల్లో ప్రకృతికి విశిష్ట స్థానం ఉందన్నారు. పంచభూతాలైన భూమి, నీరు, ఆకాశం, గాలి, అగ్నిని ఆరాధించడంతో పాటు మారేడు, వేప, తులసి వంటి మొక్కలను, ఆవు వంటి జీవరాశులను పూజించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ప్రకృతిని గౌరవించి, సంరక్షించాలనే సందేశం ఈ సంప్రదాయాల్లో దాగి ఉందని వివరించారు.

### జాతీయ అందాల కిరీటం

# సొంతం చేసుకున్న సృజనా దేవి

### మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** వైద్యురాలిగా, సామాజిక సేవకురాలిగా సేవలందిస్తున్న విశాఖపట్నానికి చెందిన డాక్టర్ ఎం. సృజనా దేవి జాతీయ స్థాయి అందాల పోటీల్లో సత్తాచాటి కిరీటం సొంతం చేసుకోవడం అభినందనీయమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. 'ఫరెవర్ మిస్ యూనివర్స్ ఇండియా-2025' విజేతగా నిలిచిన డాక్టర్ సృజనా దేవిని మంత్రి అభినందించారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి తుది పోటీల్లో దేశవ్యాప్తంగా పాల్గొన్న వేలాది మంది పోటీదారులను అధిగమించి ఆమె ఈ ఘనత సాధించడం విశేషమన్నారు. విశాఖపట్నంలోని ఓ హోటల్‌లో మంత్రి కందుల దుర్గేష్‌ను డాక్టర్ సృజనా దేవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆమెను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వైద్యురాలిగా, సామాజిక కార్యకర్తగా ఇప్పటికే సమాజంలో తనదైన ముద్ర వేసిన సృజనా దేవి, అందాల పోటీలు, వస్త్రాలంకరణ రంగంలో జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం గర్వకారణమన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ తమ ప్రతిభను చాటుతూ విజయాలు సాధించడం రాష్ట్రానికి, దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో సృజనా దేవి మరిన్ని అంతర్జాతీయ పురస్కారాలు అందుకుని దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలి సలహాదారు లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి ఎం.వి. పవన్ కార్తీక్, ఆంధ్రప్రదేశ్ స్టార్ హోటల్స్ సంఘం అధ్యక్షుడు ఆర్.వి. స్వామి పాల్గొన్నారు.












## నిరుపేద కుటుంబాలకు

# ఆర్థిక భరోసా కల్పిస్తున్న కూటమి ప్రభుత్వం

**ఆపదలో ఉన్న పేదలకు అండగా సీఎం సహాయ నిధి**

**34 మంది లబ్ధిదారులకు రూ.38.87 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్**



**రామచంద్రపురం, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** పేద ప్రజలకు వైద్య అత్యవసర పరిస్థితులు, అనుకోని ఆర్థిక ఇబ్బందులు భారంగా మారకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్ తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గానికి చెందిన 34 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.38.87 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ చేతుల మీదుగా ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందన్నారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలు, ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో ఊరటనిస్తోందని పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ పథకం చేరేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు. ప్రజల కష్టాల్లో ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని సీఎం సహాయ నిధి మరింత బలపరుస్తోందన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తమ క్లిష్ట పరిస్థితుల్లో అందిన ఈ ఆర్థిక సహాయం కుటుంబాలకు ఎంతో ఉపశమనాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, కె గంగవరం మండలం టీడీపీ అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, స్వచ్ఛంద్ర డైరెక్టర్ సలాది రమేష్, కె గంగవరం మండల జనసేన అధ్యక్షులు సిర్రా రాజకుమార్, మేడిశెట్టి సూర్యనారాయణ, రవ్వా భూషణం, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రి సుభాష్‌కు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి స్పందిస్తూ ప్రజల కష్టాల్లో తోడుగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి వ్యాఖ్యానించారు.

# పత్రి సామానులు పళ్ళ దుకాణాలు కుషి కుషీ

**రావులపాలెం, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మెయిన్ సెంటర్ ఆదివారంకోలాహలంగా జనసంద్రంగా కనిపించింది సోమవారం వినాయక చవితి పురస్కరించుకుని శుక్రవారం శనివారం ఆదివారం సోమవారం నాలుగు రోజులు సెలవులు అవ్వడంతో ప్రజలందరూ తీరిగ్గా సంతోషంగా పత్రి సామాన్లు పూజా సామాగ్రి పండ్లు తదితర వస్తువులు కొనుగోలుకై రావులపాలెం సెంటర్లో హడావిడి కనిపించింది. వరుణ్ దేవుడు కూడా కనికరించడంతో దుకాణదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఎక్కువగా మట్టి వినాయకులు అమ్మకాలు జరిగినవి ప్రకృతిని గౌరవిస్తూ ప్రకృతిని పూజిస్తూ జరిగే వినాయక చవితికి స్వచ్ఛంద సేవా సంస్థలు వినాయక ప్రతిమలు చాలాచోట్ల ఉచిత పంపిణీలు కూడాజరిగినవి. ముఖ్యంగాయువత వీధి వీధికి నిలబెట్టే వినాయక మండపాలకి అలంకరణలకు ప్రాముఖ్యతనిస్తూ సంప్రదాయం గౌరవిస్తూ జరిగే ఈ పండుగ కు ఎవరికివారు తమ శక్తికి మించి ఖర్చుపెట్టడం భక్తిలోపోటీ తత్వం కూడా చూస్తున్నాం.



# రూ. 270 కోట్లతో రామచంద్రపురం నియోజకవర్గ అభివృద్ధి

**ఒక్కరోజే రూ .22.25 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి వాసంశెట్టి సుభాష్**

**రామచంద్రపురం నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు**

**కాజులూరు మండలంలో పలు గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**కాజులూరు, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నియోజవర్గాన్ని 270 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండల పరిధిలో రూ.22.25 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపనలు చేశారు. గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.270 కోట్లతో అభివృద్ధి చేశామని, మరింత వేగవంతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, రోడ్లన్నీ గుంతల మయంగా తయారయ్యాయని విమర్శించారు. ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అన్నారు.

**రూ.150 కోట్లతో 104 రోడ్ల నిర్మాణం**

ప్రజల మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం 104 రోడ్ల నిర్మాణానికి గాను రూ.150 కోట్లు మంజూరు చేసామని మంత్రి వెల్లడించారు. వీటిలో కాజులూరు మండలంలో 9 రోడ్లు రూ.16 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. ఏసిఆర్ ప్రాజెక్ట్స్- రాణా ప్రతాప్ ఆధ్వర్యంలోచేపట్టిన ఈ రోడ్ల నిర్మాణం త్వరిత గతిన, నాణ్యతతో పూర్తిచేస్తారని మంత్రి సుభాష్ వెల్లడించారు.

**శంకుస్థాపన చేసిన రోడ్లు ఇవే**

తుమ్మనపల్లి నుండి ముతుకుమిల్లి రోడ్డు ( వయా ఆర్యవటం , బందనపూడి) -రూ.2.51 కోట్లు.
ఆర్యవటం నుండి జగన్నాథగిరి రోడ్డు (వయా తర్లంపూడి, టీ. మామిడాడ ) - రూ.2.61 కోట్లు.
అంద్రంగి నుండి యానాం ద్రాక్షారామం రోడ్డు -రూ.4.90 కోట్లు.
గొప్పిరేవు నుండి పల్లిపాలెం రోడ్డు (వయా నామవానిపాలెం) రూ.1.78 కోట్లు.
యానాం - ద్రాక్షారామం ప్రధాన రోడ్డు నుండి పొలమరుపాడు రోడ్డు - రూ.0.47 కోట్లు.
కోలంక నుండి పెద్దలంక రోడ్డు - రూ.0.49 కోట్లు.
కోలంక నుండి చలివేంద్రపాడు రోడ్డు - రూ.1.14 కోట్లు.
కోలంక నుండి నామవారిపాలెం రోడ్డు - రూ.1.39 కోట్లు.
పల్లిపాలెం నుండి ఎర్రగుంటపేట రోడ్డు - రూ.0.68 కోట్లు.

మంత్రి వాసంశెట్టి సుభాష్ పర్యటన సందర్భంగా సంబంధిత శాఖ అధికారులు పనుల వివరాలను వివరించారు. కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కాజులూరు మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, మండల జనసేన అధ్యక్షులు బొండా వెంకన్న, ఏసీఆర్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసరావు, కూటమి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ద్రాక్షారామం శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న

# హైకోర్టు జడ్జ్ శ్రీ నినాల జైసూర్య



**ద్రాక్షారామ, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం మండలం, ద్రాక్షారామం గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ నినాల జైసూర్య తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమమార్చన పూజలను భక్తిశ్రద్ధలతో జరిపించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన గౌరవనీయ హైకోర్టు జడ్జ్కి ఆలయ అర్చకులు మరియు అధికారులు వేద మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయ మర్యాదలు అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం వేద ఆశీర్వచన మండపంలో పండితులు వారికి వేద ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జితో పాటు రామచంద్రపురం 13వ జిల్లా జడ్జ్ శ్రీమతి బి.వి.ఎల్. కుమారి, సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీ వెంకటేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి ఎన్. శారద, రాజమండ్రి ప్రోటోకాల్ జడ్జ్ శ్రీ టి.వి. రాఘవేంద్రరావు అలాగే ద్రాక్షారామం ఎస్సై తదితర ప్రముఖులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## పాత కక్షలతోనే

# హెచ్ఎంపై తప్పుడు కేసు

**పోక్సో కేసులో హెచ్ఎం దుర్గాప్రసాద్ నిర్దోషి**

**కాకినాడ పోక్సో న్యాయస్థానం కీలక తీర్పు**



**అమలాపురం, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా అప్పట్లో తీవ్ర సంచలనం సృష్టించిన బండారులంక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుర్గాప్రసాద్‌పై నమోదైన పోక్సో కేసులో కాకినాడ పోక్సో న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. కేసులో ప్రధానోపాధ్యాయుడు దుర్గాప్రసాద్‌ను నిర్దోషిగా ప్రకటిస్తూ శుక్రవారం తీర్పు ఇచ్చింది. ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యాల్లో పరస్పర పొంతన లేదని, వాటిని నమ్మదగినవిగా పరిగణించలేమని న్యాయస్థానం అభిప్రాయపడినట్లు సమాచారం.

**అసలేం జరిగిందంటే..**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా బండారులంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022లో ఈ కేసు నమోదైంది. పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న బాలిక పట్ల ప్రధానోపాధ్యాయుడు దుర్గాప్రసాద్ అసభ్యంగా ప్రవర్తించారంటూ బాలిక బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ప్రధానోపాధ్యాయుడిని అరెస్టు చేశారు.

**పాత కక్షలే కారణమంటూ వాదన**

కేసు కాకినాడ పోక్సో న్యాయస్థానంలో విచారణకు రాగా, నిందితుడి తరఫున న్యాయవాది మహమ్మద్ ఆజం వాదనలు వినిపించారు. కేసు నమోదు కావడానికి ముందు చోటుచేసుకున్న పాఠశాల వివాదాన్ని, దానికి సంబంధించిన పత్రాలను న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చారు. న్యాయవాది వాదనల ప్రకారం.. నేరం జరిగినట్లు ఆరోపిస్తున్న తేదీకి కొంతకాలం ముందు అదే పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న బాధిత బాలిక సోదరుడు పాఠశాలలోని గ్రీన్ బోర్డును ధ్వంసం చేశాడు. క్రమశిక్షణా చర్యల్లో భాగంగా ప్రధానోపాధ్యాయుడు దుర్గాప్రసాద్ ఆ విద్యార్థిని పరీక్షలు రాయకుండా అడ్డుకున్నారని వాదించారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థి తల్లి పాఠశాలకు వచ్చి ప్రధానోపాధ్యాయుడితో వివాదానికి దిగినట్లు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.

**క్షమాపణ లేఖపై విచారణ**

గ్రీన్ బోర్డు ధ్వంసం ఘటనపై అప్పట్లో బాలల హక్కుల సంఘం విచారణ చేపట్టినట్లు న్యాయవాది తెలిపారు. విచారణ అనంతరం తప్పు చేసిన విద్యార్థిని మందలించడంతో పాటు, విద్యార్థి మరియు అతని తల్లి పాఠశాల యాజమాన్యానికి క్షమాపణ లేఖ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థిని పాఠశాలలో కొనసాగేందుకు అనుమతించినట్లు కోర్టుకు వివరించారు. ఈ నేపథ్యంలో పాత కక్షల కారణంగానే ప్రధానోపాధ్యాయుడిపై కేసు పెట్టించారన్నది నిందితుడి తరఫు న్యాయవాది ప్రధాన వాదనగా నిలిచింది.

**సాక్ష్యాల్లో పొంతన లేదని కోర్టు గుర్తింపు**

కేసు విచారణ సందర్భంగా బాధిత బాలిక, ఆమె తల్లి, సోదరుడు ఇచ్చిన వాంగ్మూలాల్లో పలు అంశాల్లో పొంతన లేదని న్యాయస్థానం గుర్తించినట్లు సమాచారం. నిందితుడి తరఫు న్యాయవాది చేసిన వాదనలు, సమర్పించిన సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం.. నేరం నిరూపితమయ్యే స్థాయిలో ప్రాసిక్యూషన్ సాక్ష్యాలు లేవని తేల్చినట్లు తెలిసింది. దీంతో ప్రధానోపాధ్యాయుడు దుర్గాప్రసాద్‌ను నిర్దోషిగా ప్రకటిస్తూ కాకినాడ పోక్సో న్యాయస్థానం తుది తీర్పు వెలువరించింది. నాలుగేళ్లుగా కేసుతో మానసిక క్షోభకు గురైన ఉపాధ్యాయుడికి ఈ తీర్పు ఊరటనిచ్చింది.

## శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయ ప్రతిష్టకు

# భంగం కలిగిస్తే సహించేది లేదు

**ఈవో దుర్గా భవాని**

**ద్రాక్షారామ, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** ద్రాక్షారామం గ్రామంలో శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారిణి మరియు సహాయ కమిషనర్ దేవదాయ ధర్మదాయ శాఖ శ్రీమతి ఏ.వి. దుర్గా భవాని మీడియా వారికి తెలియజేయునది. సదరు దేవస్థానం ఎంతో ప్రాశస్త్యం కలిగిన పురాతనమైనది అంతటి మహీమన్వితమైన క్షేత్రం లో నేను కార్యనిర్వాహనదికారిణిగా పనిచేయడం నా పూర్వజన్మ సుకృతం. ఈ దేవాలయం పై కొంత మంది లేనిపోనీ ఆరోపణలు, అపోహలు సృష్టించి ఆలయ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారు అదే విధముగా భక్తులు మనోభావాలు దెబ్బతిస్తునారు ఈ దేవస్థానంలో ప్రతినిత్యం భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేయడంమైనది ఈ అన్న ప్రసాదంను ఎంతో రుచిగా, శుచిగా తయారు చేయడం జరుగుతుంది. అన్నప్రసాదం, ప్రసాదములు తయారీ విధములలో దేవదాయ శాఖ ఉన్నతాధికారుల నిబంధన ప్రకారం, దిట్టం ప్రకారం తయారు చేయుటజరుగుతుంది. అదేవిధముగా పదార్థముల ముడి సరుకు ప్రతి నెల ల్యాబ్ టెస్ట్ కు పంపి ఆమోదం పొందిన సరుకునే స్టాక్ రూమ్ లో ఉంచుతాము అదేవిధముగా ఒక మనిషికి అన్నప్రసాదం ఏర్పాటుకు దేవదాయ శాఖ దిట్టం అనుసరించి ప్రస్తుత టెండరు ధరలు ప్రకారం రూ.36.50/-పై లు ఖర్చు అగును అన్ని దేవస్థానములలో ఆడిట్ ఉంటుందని అదే మాదిరిగా మన దేవాలయంలో కూడా ఆడిట్ నిబందనలు ప్రకారం వ్యవరిస్తునము తెలియచేసి ఉన్నారు. కూటమి ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి పాటుపడుతుందని ఎటువంటి అవక తవకలు లేకుండ దేవాలయముల నిర్వహణ పారదర్శంగా జరుగుతుందని ఈ సందర్భగా తెలియజేసియున్నారు. అదే విధముగా దేవాలయములో జరిపే అన్ని కైంకర్యాలు, సేవలు, ఆర్జిత సేవలను మరియు పండుగులను అనవయతిగా సాంప్రదాయబద్ధంగా నిర్వహించుట జరుగుచున్నది. అదేవిధముగా దేవాలయములో వచ్చే భక్తులకు అన్ని సౌఖర్యాలను కల్పించి సక్రమముగా దర్శనం అయ్యే విధముగా అన్ని ఏర్పాట్లు చేయుచున్నాము. సదరు దేవస్థానం ప్రాకారమునకు ఆనుకుని ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి దేవస్థానమునకు శ్రీయుత ఉప కమిషనర్ దేవదాయ ధర్మదాయ శాఖ కాకినాడ వారు ఉత్తర్వులు అనుసారం నేను సింగల్ ట్రస్టీగా ప్రమాణ స్వీకారం చేసియున్నాను సదరు దేవస్థానం అభివృద్ధికి కూడా నేను నా పూర్తి సహకారం అందిస్తానని, గతములో ప్రైవేట్ యజమాన్యం నిర్వహించే కార్తీక మాసం ధీపారాధన మహోత్సవమును ఈ సంవత్సరం కూడా యదావిధిగా అత్యంత అంగరంగా వైభవంగా పార్టీలకు అతీతముగా దాతలు సహాయ సహకారములతో నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలియ జేయుచున్నాను. స్థానిక శాసన సభ్యులు మరియు మంత్రివర్యులు శ్రీ వాసంశెట్టి సుభాస్ గారు సూచనలు మేరకు శ్రీమాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం మరింత అభివృద్ధి చేసి భక్తులకు మరింత సౌఖర్యాల కల్పనకు తోడ్పతానని మరియు శ్రీ ప్రసన్న అంజనేయ స్వామి వారి దేవస్థానం మరింత అభివృద్ధి చేసి కార్తీక మాస దీపారాదన మహోత్సవమును మరింత అంగరంగా ప్రబవంగా యదావిధిగా దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తామని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానము మరియు శ్రీ ప్రసన్న అంజనేయ స్వామి వారి దేవస్థానం కార్తీక మాస దీపారాధన మహోత్సవములపై వచ్చే ఎటువంటి వదంతులు నమ్మవద్దన్ని ఈ సందర్భంగా భక్తలు మీడియా మిత్రుల ద్వారా తెలియజేయుచున్నాము.



# కాకినాడ నగరం సమగ్ర అభివృద్ధికి భారీ ప్రాజెక్టులు

- రూ.354 కోట్ల తో తాగునీటి ప్రాజెక్టు
- రూ.39 కోట్లతో రహదారుల అభివృద్ధి
- రూ.25 కోట్లతో గ్రీనరీ
- రూ.200-250 కోట్లతో యూజీడీ ఏర్పాటుకు కసరత్తు
- పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి.నారాయణ




**కాకినాడ, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ నగరాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు భారీ ప్రాజెక్టులతో కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు మంత్రి పి నారాయణ తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, గ్రీనరీ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి కీలక రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఆదివారం కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ వార్షిక అభివృద్ధి, ప్రాజెక్టులపై జిల్లా కలెక్టర్, కమిషనర్, ఎమ్మెల్యేలు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని మంత్రి తెలిపారు. కాకినాడలో రూ.354 కోట్లతో తాగునీటి ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని, నీటి కేటాయింపులకు సంబంధించిన జీవో త్వరలో వెలువడనున్నందున పనులను మరింత వేగవంతం చేస్తామని చెప్పారు. జిల్లాలో ఏర్పాటు చేస్తున్న వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ద్వారా పరిసర మున్సిపాలిటీలు, పంచాయతీల నుంచి సేకరించే ఘన వ్యర్థాలను శుద్ధి చేసి విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. ప్లాంట్‌కు అవసరమైన నీటి సరఫరా సమస్యను కూడా త్వరగా పరిష్కరిస్తామన్నారు. నగర పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు ఎండ్ టు ఎండ్ రోడ్లు అవసరమని పేర్కొన్న మంత్రి, రహదారుల అభివృద్ధికి రూ.39 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. బ్యాలెన్స్ రోడ్లతో పాటు కచ్చా, గ్రావెల్ రోడ్లను అభివృద్ధి చేయడంతోపాటు అవసరమైన ప్రాంతాల్లో సెంట్రల్ డివైడర్లు ఏర్పాటు చేస్తామన్నారు. స్వీపింగ్ యంత్రాలు సమర్థంగా పనిచేసేందుకు రహదారులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో గ్రీన్ ఏరియాను 50 శాతానికి పెంచాలన్న లక్ష్యానికి అనుగుణంగా కాకినాడలో పార్కులు, గ్రీనరీ అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఇప్పటికే టెండర్లు పిలిచామని, త్వరలో ఖరారు చేసి ఏడాదిన్నర నుంచి రెండేళ్లలో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగర పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థేనని మంత్రి స్పష్టం చేశారు. ఇళ్ల నుంచి వెలువడే మురుగునీరు బహిరంగ డ్రైన్లలోకి చేరకుండా భూగర్భ పైపుల ద్వారా తరలించేలా యూజీడీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. కాకినాడలో యూజీడీ ప్రాజెక్టుకు రూ.200--250 కోట్ల వరకు నిధులు సమకూర్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని, యూఐడీఎఫ్-3, యూఐడీఎఫ్-4 తదితర పథకాల ద్వారా నిధుల సమీకరణకు అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కన్సల్టెంట్‌ను నియమించి ప్రాజెక్టును త్వరగా ముందుకు తీసుకెళ్లనున్నట్లు చెప్పారు.

**అభివృద్ధి పనులకు ప్రాధాన్యం**

కాకినాడ నగరంలో ఇప్పటికే మంజూరైన నిధులు, చేపట్టిన పనులు, పెండింగ్ ప్రతిపాదనలు, భవిష్యత్ అవసరాలపై సమగ్రంగా సమీక్షించినట్లు సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు. పారిశుధ్య వ్యవస్థను మరింత మెరుగుపరచడంతోపాటు అవసరమైన చోట్ల రహదారుల నిర్మాణం, డ్రైనేజీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. నగరంలో మురుగునీరు శుద్ధి చేయకుండా సముద్రంలోకి చేరకుండా ఎస్టీపీలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టు ద్వారా చేపట్టిన పనులతోపాటు ఇంకా పూర్తిచేయాల్సిన పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్నరాజప్ప, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్, కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, ఎస్ఈ పి.వెంకటరావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృద్వి చరణ్, ఈఈలు మాచిరాజు, కనకారావు, మెప్మా పీడీ శైలజ, టౌన్ ప్రాజెక్ట్ మేనేజర్ డి.వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం : పిక్కి నాగేంద్ర



**తాళ్లపూడి, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర తెలిపారు. ఆదివారం తాళ్లపూడి మండలంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఇండుగుల రామకృష్ణ ఆధ్వర్యంలో ఆయన పర్యటించారు. తాడిపూడి, పోచవరం, తుపాకులగూడెం గ్రామాల్లో పర్యటించి ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాడిపూడి గ్రామంలోని ప్రధాన రహదారి లోతట్టుగా ఉండటంతో వర్షాలు కురిసినప్పుడు నీరు నిలిచిపోతోందని స్థానికులు నాగేంద్ర దృష్టికి తీసుకెళ్లారు. సరైన మురుగునీటి కాలువల వ్యవస్థ లేకపోవడంతో పారిశుధ్య సమస్యలు ఏర్పడటంతోపాటు దోమల ఉధృతి పెరుగుతోందని తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు పైభాగ నీటి నిల్వ ట్యాంకు నిర్మించాలని కోరారు. పోచవరం-తాడిపూడి మధ్య ఎర్రకాలువపై కొత్త వంతెన నిర్మాణ పనులు జాప్యం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వివరించారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారులతోపాటు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నాగేంద్ర హామీ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో బుట్టాయగూడెం-పట్టిసీమ-కొవ్వూరు గోదావరి గట్టు మీదుగా రెండు వరుసల జాతీయ రహదారి నిర్మాణం జరిగితే పోలవరం పర్యాటక ప్రాంత అభివృద్ధితోపాటు తాళ్లపూడి, కొవ్వూరు మండలాల అభివృద్ధి వేగవంతమవుతుందని నాగేంద్ర పేర్కొన్నారు. ఈ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలోని రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, కొవ్వూరు, నిడదవోలు మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ స్థానాల్లో బీజేపీ తరఫున కార్యకర్తలు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎక్కువ మంది బీజేపీ కార్యకర్తలు, నాయకులను ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. అనంతరం తాడిపూడి గ్రామంలో ఇటీవల మృతిచెందిన బీజేపీ మండల కార్యదర్శి బత్తుల విష్ణు కుటుంబ సభ్యులను పిక్కి నాగేంద్ర పరామర్శించారు. కుటుంబానికి బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తిరుమలశెట్టి కృష్ణ, నామా రంగనాయకులు, కొండేపాటి సత్యనారాయణ, ఉండవల్లి శ్రీనివాస్, కసిరెడ్డి సన్యాసినాయుడు, మల్లిపూడి రాజేష్, బట్టు రమేష్, నక్కా వెంకటేశ్వరరావు, ప్రగడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఏటా మట్టి వినాయకుల పంపిణీ..

# పర్యావరణ పరిరక్షణకు రామచంద్రారెడ్డి బాట







**రాయవరం, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణపై తనకున్న బాధ్యతను చాటుకుంటూ రాయవరం మండలం పసలపూడి గ్రామానికి చెందిన ద్వారంపూడి రామచంద్రారెడ్డి (డి.ఆర్.సి) ప్రతి సంవత్సరం స్వచ్ఛందంగా పర్యావరణహిత మట్టి వినాయక ప్రతిమలను గ్రామస్తులకు ఉచితంగా పంపిణీ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

వినాయక చవితి సందర్భంగా ఈ ఏడాది కూడా నాలుగు మట్టి వినాయక ప్రతిమలను గ్రామస్తులకు ఉచితంగా అందజేశారు. పండుగ ఆధ్యాత్మికతకు ఎలాంటి భంగం కలగకుండా, ప్రకృతికి హాని కలిగించకుండా వేడుకలు నిర్వహించాలనే సందేశంతో ఆయన ఈ కార్యక్రమాన్ని ఏటా కొనసాగిస్తున్నారు. రసాయనాలతో తయారయ్యే విగ్రహాల కారణంగా నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, మట్టి వినాయకులను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తనవంతు బాధ్యతగా రామచంద్రారెడ్డి చేస్తున్న సేవ అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఏటా ఎలాంటి ప్రచార ఆర్భాటం లేకుండా స్వచ్ఛందంగా మట్టి వినాయకులను పంపిణీ చేస్తూ పర్యావరణహిత పండుగకు ప్రోత్సాహం అందిస్తున్న రామచంద్రారెడ్డి సేవా దృక్పథాన్ని గ్రామంలోని పలువురు అభినందించారు.

### కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో

# వినాయక విగ్రహాలు పంపిణీ




**కాకినాడ, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పరాభవనామ సంవత్సర భాద్రపద శుద్ధ చవితి వినాయక చవితి పండుగ సందర్భంగా నగర పాత్రికేయులకు వినాయక ప్రతిమలు,పూజా పుస్తకాలు,స్వీట్స్ పంపిణీ చేశారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రెడ్డిపల్లి రాజేష్, కార్యదర్శి డెంకాడ మోహన్ మాట్లాడుతూ ప్రతి పండుగ సందర్భంగా నగర పాత్రికేయులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఆదివారం కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ తరఫున వినాయక చవితికి సంబంధించిన విగ్రహం, పూజా పుస్తకాలు, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. బీజేపీ నాయకులు చెక్కా రమేష్ విగ్రహాలు,రాజ్ జ్యుయలరి వారు పూజ పుస్తకాలు,గోకుల్ జ్యోతి ఎడిటర్ ఈగల లక్ష్మీనారాయణ యాదవ్ స్వీట్స్ సమకూర్చారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాకినాడ ప్రజలు,పాత్రికేయ సోదరులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలు ఆనందంగా, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో శ్రీధర్, సాయి, ఆకెళ్ళ శ్రీనివాస్, గుండు శ్రీనివాసరావు, ప్రసాద్, బన్నీ, మహేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

### ఎల్‌నినో పేరుతో రైతుకు నీళ్లివ్వకుండా

# సీఎం చంద్రబాబు రాజకీయం

**డీసీసీ బ్యాంకు, కౌడలో భారీ ఎత్తున అక్రమాలు**
**డిప్యూటీ సీఎంను బురిడీ కొట్టించిన తుమ్మల, తలాటం**
**జిల్లా మంత్రి పవన్ కళ్యాణ్ కలుగజేసుకోవాలి**
**వైసీపీ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా, దవులూరి దొరబాబు డిమాండ్**




**కాకినాడ, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో ఎల్నినో పేరుతో సీఎం చంద్రబాబు రైతుల నోట్లో మట్టి కొట్టి వారికి తీవ్ర నష్టాన్ని కలుగజేస్తున్నారని పక్క రాష్ట్రం తెలంగాణలో ఇదే తరహా వాతావరణం ఉన్నా అక్కడ 93 శాతం భూములు సాగవుతున్నాయని వైసీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రామలింగేశ్వర రావు (రాజా) అన్నారు. చంద్రబాబు పంటలకు నీళ్లు అందించే విషయంపై దృష్టి పెట్టకుండా రాజకీయం చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నాడని తెలిపారు. ఆదివారం కాకినాడలోని జిల్లా వైసీపీ కార్యాలయంలో రాజా విలేకరులతో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని వారికి రుణాలను రీ షెడ్యూల్ చేయాలని, తక్షణమే కొత్త రుణాలు అందివ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో సుమారు 2 కోట్ల 25 లక్షల రూపాయల అవినీతి జరిగిందని దీనిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఏప్రిల్ 1వ తేదీన జీతాలు పెంచి జులై ఒకటో తేదీన వారి నుంచి తిరిగి తీసుకున్నారన్నారు. అలాగే పిఠాపురం నియోజకవర్గంలో గొల్లప్రోలు మండలంలోని కొడవలి కొండపైన మైనింగ్ నిర్వహిస్తున్నారని దానిని ఆపాలని నేపాల్, శ్రీలంక దేశాలకు చెందిన బౌద్ధవులు నిరసన చేపట్టినట్లు చెప్పారు. దీనివల్ల అంతర్జాతీయ స్థాయిలో జిల్లా పరువు పోయిందన్నారు. అలాగే పిఠాపురంలో కాకినాడ అభివృద్ధి అదారిత సంస్థ (కౌడ)నిధులు దుర్వినియోగమయ్యాయని చెప్పారు. ఎటువంటి అనుమతులు లేకుండా 5 లక్షల రూపాయల లోపు పనులు చేయకుండా బిల్లులు తీసుకుంటున్నారని రాజా చెప్పారు. ఈ విధంగా పిఠాపురం నియోజకవర్గంలోను, డిసిసి బ్యాంకులో అక్రమాలు జరుగుతున్నా జిల్లాకు చెందిన మంత్రి పవన్ కళ్యాణ్ స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ అక్రమాల విషయం పవన్ కళ్యాణ్ కు తెలిసిందా లేదా తెలిస్తే ఎందుకు మిన్నకుండిపోయారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. జరుగుతున్న అక్రమాల వెనుక ఎవరున్నారో విచారణ చేయాలని రాజా డిమాండ్ చేశారు. పెద్దాపురం వైసీపీ ఇంచార్జ్ దవులూరి దొరబాబు మాట్లాడుతూ డిసిసిబి ఉద్యోగులను భయపెట్టి వారి జీతాలు పెంచి 2 కోట్ల 50లక్షలు కాజేసిన డిసిసి బ్యాంక్ అధ్యక్షుడు తుమ్మల బాబుపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పదోన్నతులు కలిపిస్తానంటూ ఉద్యోగుల వద్ద కూడా భారీగా నగదు కాజేసినట్లు చెప్పారు. జులై 1వ తేదీన అనపర్తి, రఘుదేవపురం, మురముళ్ళ, ప్రత్తిపాడు డిసిసి బ్యాంక్ బ్రాంచ్ వారు అధ్యక్షుడు బాబుకు నగదు రూపంలో అందించారని చెప్పారు. ఇది నిజం కాకపోతే జులై 2వ తేదీ సీసీటీవీ కెమెరాల పుటేజీలను బయటపెట్టాలని దవులూరి డిమాండ్ చేశారు. డిసిసి బ్యాంక్, కౌడ అక్రమాలు, కొడవలి అక్రమ మైనింగ్ పైనా తమ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని దొరబాబు చెప్పారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు వర్ధినీడి సుజాత, జమ్మలమడక నాగమణి, రావూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అవమానం

**హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని దళిత సంఘాల డిమాండ్**



**కాజులూరు, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలానికి చెందిన నగులపు హమారా ప్రసాద్ సోషల్ మీడియా వేదికగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను, రాజ్యాంగాన్ని కించపరుస్తూ వ్యాఖ్యలు చేయడంపై దళిత, బహుజన, వామపక్ష ప్రజా సంఘాలు మరియు అంబేద్కర్ వాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి గొల్లపాలెం మెయిన్ రోడ్డు పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం ఉదయం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించి, ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ జీవిత చరిత్రను వక్రీకరిస్తూ హమారా ప్రసాద్ రాస్తున్న కల్పిత పుస్తకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే నిషేధించాలని నాయకులు కోరారు. వాక్ స్వాతంత్రానికి తాము వ్యతిరేకం కాదని, అయితే కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా, రాజ్యాంగ విలువలను అవహేళన చేసే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఇకపై కూడా ఇలాంటి అనుచిత చర్యలకు పాల్పడితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.



# కడియం నర్సరీలకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావాలి

## నర్సరీ రైతుల సమస్యల పరిష్కారానికి బ్యాంకర్లతో త్వరలో సమావేశం: మంత్రి కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** కడియం నర్సరీల ప్రత్యేకతను ప్రపంచస్థాయిలో మరింతగా నిలబెట్టేందుకు నూతన పాలకవర్గం కృషి చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. కడియం గ్రామంలోని జీఎన్ఆర్ సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించిన సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ రైతుల సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి కందుల దుర్గేష్, రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నూతన పాలకవర్గం నర్సరీ రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా కడియం నర్సరీలకు ప్రత్యేక గుర్తింపు ఉందని మంత్రి తెలిపారు. ఈ పేరును మరింత విస్తరించేలా నర్సరీ రైతులు, సంఘం సమష్టిగా పనిచేయాలని కోరారు. నర్సరీ రంగంలో కొంతమంది రైతులు మాత్రమే ఆర్థికంగా బలపడగా, అధిక శాతం మంది చిన్న, సన్నకారు రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సరీ రైతులకు రుణాల మంజూరులో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు త్వరలో బ్యాంకింగ్ అధికారులు, నర్సరీ రైతులు, సంఘం ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరితో కలిసి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసి రైతుల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఆధునిక పూల సాగు పద్ధతులను కడియం ప్రాంత రైతులకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు అందిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి ప్రాంతీయంగా పూల సాగు పరిశోధనా సంస్థ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పరిశోధన, ఆధునిక సాగు విధానాలు, కొత్త మొక్కల అభివృద్ధి, మార్కెటింగ్ అంశాల్లో రైతులకు అవసరమైన సహకారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో నర్సరీ రైతులకు ఉచిత విద్యుత్తు కొనసాగింపుతో పాటు వాల్టా చట్టానికి సంబంధించిన అంశాల్లోనూ ప్రత్యేక చొరవ తీసుకున్నామని మంత్రి గుర్తుచేశారు. అటవీ ప్రాంతాలకు పర్యావరణహిత మొక్కల సరఫరాకు సంబంధించిన అనుమతుల విషయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయాలు తీసుకునేలా కృషి చేసినట్లు తెలిపారు. కడియం నర్సరీ రంగం తమకు సొంతింటి వంటిదని మంత్రి పేర్కొన్నారు. చివరి రైతు వరకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా సంఘం స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. నర్సరీ రైతుల సంక్షేమం, అభివృద్ధికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన మాజీ నర్సరీ సంఘం అధ్యక్షుడు రత్నం అయ్యప్పను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. రైతుల అభివృద్ధికి వ్యక్తిగతంగా సహకారం అందించడం అభినందనీయమన్నారు. నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన బొర్సు సుబ్బారాయుడుతో పాటు పాలకవర్గ సభ్యులు కామిశెట్టి వెంకటేష్, ఉండమట్ల అర్జున్, దూలం సత్యనారాయణమూర్తి, గట్టా కృష్ణ భగవాన్, సానా పల్లపురాజు, డేగల రాము, పుల్లా శ్రీను, బోడపాటి చంద్రశేఖర శ్రీనివాస్, పాటంశెట్టి శ్రీనివాస్, తాడాల సత్యనారాయణ, అన్నందేవుల వెంకటేశ్వరరావు తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. వారితో మంత్రి ప్రమాణం చేయించి శుభాకాంక్షలు తెలిపారు. నర్సరీ రైతుల విశ్వాసాన్ని నిలబెట్టుకుని సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

### రాజమహేంద్రవరం వేదికగా

# వాహనదారులకు పండుగ

- ‘డి-టూ-డబ్ల్యూ’ ఆవిష్కరణలో సందడి చేసిన సుప్రసిద్ధ సినీ నటుడు పృథ్వీరాజ్
- రాజమహేంద్రవరం నడిబొడ్డున లాలాచెరువులో అట్టహాసంగా ప్రారంభోత్సవం
- మూడు దశాబ్దాలుగా వెండితెరపై విలక్షణ నటనతో చెరగని ముద్ర వేసిన తారక
- వేదికపై రాజకీయ నాయకుల గొంతులను అనుకరించి నవ్వించిన మిమిక్రీ రమేష్
- కార్ల యజమానులకు ఎంతో ఊరటనిస్తూ ఒకే ప్రాంగణంలో సమస్త ఉపకరణాలు
- సరికొత్త వ్యాపార ఆలోచనతో ముందుకొచ్చిన సీఈఓ శివకుమార్, ఎండీ కరుటూరి పావని
- కందెనలు మొదలుకొని అత్యుత్తమ నాణ్యత గల కార్ యాక్సెసరీస్ వరకు సర్వం సిద్ధం
- పరిమిత కాలం పాటు వినియోగదారులకు అరవై శాతం వరకు కళ్లు చెదిరే తగ్గింపు



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** కారు యజమానుల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ సమస్త వాహన విడిభాగాలకై రాజమహేంద్రవరంలో ఒక భారీ మల్టీ-బ్రాండ్ వేదిక ప్రారంభమైంది. లాలాచెరువు కూడలిలో సర్వాంగ సుందరంగా ముస్తాబైన ‘డి-టూ-డబ్ల్యూ’ ఆటోమొబైల్ స్టోర్ ఆదివారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. విలక్షణమైన పాత్రలు, పొట్టచెక్కలయ్యే హాస్యంతో తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక పేజీని లిఖించుకున్న అగ్ర నటుడు పృథ్వీరాజ్ ఈ వేడుకను అట్టహాసంగా ప్రారంభించారు. ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో తన నటనతో కోట్లాది మందిని మెప్పించిన ఈ తారక రాకతో వేడుకకు ప్రత్యేక ఆకర్షణ తోడైంది. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన మిమిక్రీ కళాకారుడు రమేష్ తన గళంతో చేసిన మాయాజాలం ఆహుతులకు వినోదాన్ని పంచింది. వినియోగదారులు కారు కొనుగోలు చేసిన తర్వాత అవసరమైన అదనపు హంగులు, విడిభాగాల కోసం పడే ఇబ్బందులను ఈ స్టోర్ తొలగిస్తుందని పృథ్వీరాజ్ వేదికపై నుంచి పేర్కొన్నారు. స్పేర్ పార్ట్స్ మొదలుకొని లూబ్రికెంట్స్ వరకు అన్నీ నాణ్యమైన బ్రాండ్లతో ఒకే చోట అందించాలన్న ఆలోచనతో ముందుకొచ్చిన సీఈఓ శివకుమార్, మేనేజింగ్ డైరెక్టర్ కరుటూరి పావని వ్యాపార దార్శనికతను ఆయన కొనియాడారు. అనంతరం సీఈఓ శివకుమార్ మాట్లాడుతూ ఆటోమొబైల్ రంగంలో నమ్మకానికి, నాణ్యతకు తమ స్టోర్ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రారంభోత్సవ సంబరాల్లో భాగంగా స్టోర్‌ను సందర్శించే వినియోగదారులకు పరిమిత కాలం పాటు ఎంపిక చేసిన విడిభాగాలపై అరవై శాతం వరకు భారీ తగ్గింపును అందిస్తున్నట్లు వెల్లడించారు.

# వినాయక చవితి శుభాకాంక్షలు : కలెక్టర్

### సెప్టెంబరు 14న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం రద్దు



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి జ్ఞానం, శుభం, సుఖసంతోషాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కోరారు. వినాయక చవితి మన సంస్కృతి, సంప్రదాయాల్లో విశిష్టమైన పండుగ అని కలెక్టర్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని, రసాయనిక రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన విగ్రహాలకు దూరంగా ఉండాలని కోరారు. విగ్రహాల నిమజ్జనం సమయంలో జలవనరులు కలుషితం కాకుండా అధికారులు సూచించిన ప్రాంతాల్లోనే నిర్వహించాలని తెలిపారు. పండుగ సందర్భంగా అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ధ్వనివర్ధక పరికరాల వినియోగంపై అమల్లో ఉన్న నిబంధనలను పాటించాలని సూచించారు. బాణాసంచా వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ప్రజల భద్రత, ప్రశాంత వాతావరణం, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**14న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం రద్దు**

వినాయక చవితి సందర్భంగా సెప్టెంబరు 14న ప్రభుత్వ సెలవు ఉన్నందున జిల్లా కలెక్టరేట్‌తో పాటు క్షేత్రస్థాయిలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని సోమవారం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. అత్యవసర ప్రజా ఫిర్యాదులు, వినతులను 1100 ఉచిత ఫోన్ నంబరు ద్వారా లేదా మీకోసం ప్రభుత్వ అంతర్జాల వేదిక ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.

### వినాయక చవితిని

# ప్రశాంతంగా జరుపుకోవాలి

### మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలి: ఎస్పీ నరసింహ కిషోర్



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పర్యావరణానికి హాని కలగకుండా మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి పూజించాలని కోరారు. విగ్రహాల నిమజ్జన సమయంలోనూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జిల్లాలో వినాయక చవితి వేడుకలు, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసుశాఖ సూచనలు, భద్రతా నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. వేడుకల సందర్భంగా ప్రజలు సంయమనం పాటిస్తూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. నిమజ్జన ఊరేగింపుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని, పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో సకల శుభాలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఎస్పీ ఆకాంక్షించారు. ప్రజలు చేపట్టే ప్రతి కార్యక్రమంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయాలు చేకూరాలని కోరారు. జిల్లా ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా వినాయక చవితిని జరుపుకోవాలని ఎస్పీ నరసింహ కిషోర్ ఆకాంక్షించారు.

# రామినీడి మురళి యువసేన ఆవిర్భావం

### పేదలకు విద్య, వైద్య సేవలు అందిస్తాం



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం: రాజకీయ పార్టీలకు,కుల మతాలకు అతీతంగా పేదలకు విద్య వైద్య సేవలు అందించేందుకు రామినీడి మురళి యువసేన కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.రౌతు తాతాలు కల్యాణమండపంలో ఆదివారం జరిగిన ఆత్మీయ కలయిక కార్యక్రమంలో రామినీడి మురళి యువసేన ఆవిర్భావించింది.నిర్వాహకులు షేక్ సుభానీ,షేక్ రాజా,శాండి,ఉమా యాదవ్,బబ్లు, తదితర యువసేన సభ్యుల ఆధ్వర్యంలో ఈ సందర్భంగా పలువురు ప్రముఖులను సత్కరించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డోకల మురళి, డాక్టర్ బిక్కిన రామ్మోహనరావు,మాజీ సర్పంచ్ అన్నందేవుల సూర్యప్రకాశరావు, యజ్జరపు మరిడయ్య,చిన్న వయసులో బిలియర్డ్స్ నేషనల్స్ కు ఎంపికైన ఉషారాణిలను ఈ సందర్భంగా సత్కరించారు.అనంతరం కార్యక్రమంలో రామినీడి మురళి మాట్లాడుతూ గత 30 ఏళ్ళుగా తనతో కలిసి పయనిస్తున్న యువత పైరజాసేవలో భాగస్వాములయ్యేందుకు రామినీడి మురళి యువసేన ఏర్పాటు చేశారని,యువత విద్యార్థులు సన్మార్గంలో నడిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. యువసేన ఆధ్వర్యంలో నెలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరం నిర్వహించేయోచన ఉందని రామినీడి మురళి చెప్పారు.ఈ సందర్భంగా యువసేన సభ్యులు రామినీడి మురళిని గజమాలతో ఘనంగా సన్మానించారు.అల్లు శేషునారాయణరావు,సప్పా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# నేడు పీజీఆర్ఎస్ రద్దు



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 13, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం: వినాయక చవితి పర్వదినం సందర్భంగా సెప్టెంబర్ 14న నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. సోమవారం నిర్వహించాల్సిన కార్యక్రమం రద్దు చేసిన విషయాన్ని అర్జీదారులు గమనించాలని కోరారు. తదుపరి సోమవారం నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు. అత్యవసర సమస్యలు, ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1100 ఉచిత ఫోన్ సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. సమస్యలు, ఫిర్యాదులను 1100 ఉచిత ఫోన్ సేవల ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేసిన ‘మీకోసం’ అంతర్జాల వేదిక ద్వారా కూడా ఫిర్యాదులను నమోదు చేయవచ్చన్నారు. నమోదు చేసిన ఫిర్యాదుల పరిష్కార స్థితిని తెలుసుకునే అవకాశం ఉందని రాహుల్ మీనా పేర్కొన్నారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
సువర్ణావకాశం
₹99/- లకే మీ ప్రకటన!
స్థానిక వ్యాపారాన్ని పదిమందికి పరిచయం చేయండి! అత్యంత తక్కువ ధరకే క్లాసిఫైడ్స్.
ఇల్లు అమ్మకాలు / అద్దెలు | వాహనాల అమ్మకం | ట్యూషన్ & & విద్య | ఉద్యోగ అవకాశాలు | సర్వీసు& రిపేర్లు | ఇతర ప్రకటనలు
ఎందుకు విశ్వం వాయిస్?
అత్యంత తక్కువ ధర (₹99 మాత్రమే)
కాకినాడ పరిధిలో విస్తృత ప్రచారం
సోషల్ మీడియాలోనూ ఉచిత ప్రమోషన్
ఇప్పుడే సంప్రదించండి: 9246033999, 7579339999 9246033999 కాకినాడ కార్యాలయం



## ప్రభాస్ 'స్పిరిట్'లో ఐశ్వర్య లక్ష్మి.. నిజమేనా ?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా రాబోతున్న భారీ అంచనాలు ఉన్న సినిమా 'స్పిరిట్'. ఈ పోలీస్ యాక్షన్ డ్రామా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఐతే, లేటెస్ట్ కథనాల ప్రకారం, ఈ చిత్రంలో ఒక అతిథి పాత్ర కోసం ఐశ్వర్య లక్ష్మిను తీసుకున్నారని తెలుస్తోంది. ఓ పోలీస్ పాత్రలో ఐశ్వర్య లక్ష్మి ఈ సినిమాలో నటిస్తోందని.. ఆమె పాత్ర చాలా ఎమోషనల్ గా సాగుతుందని తెలుస్తోంది. కాగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ఓ పవర్ ఫుల్ కాప్ స్టోరీగా రాబోతుంది. ఇక ఈ సినిమాలో త్రుప్తి దిమ్రిని హీరోయిన్‌గా నటిస్తోంది. ఇక ఈ సినిమా ఫ్లాష్ బ్యాక్ లో ప్రభాస్ పక్కా వైల్డ్ అండ్ మాస్ అవతార్ లో కనిపించబోతున్నాడు. ఈ చిత్రాన్ని టి-సిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ భారీ స్థాయిలో నిర్మించనున్నాయి. అన్నట్టు 'స్పిరిట్' మెయిన్ కథాంశమే చాలా కొత్తగా ఉంటుందని.. సందీప్ రెడ్డి వంగా నుంచి మరో వినూత్న సినిమా రాబోతుంది. మొత్తానికి ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి.

# 'సైమా' 2026 అవార్డుల విజేతలు వీళ్లే !

సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (సైమా) -- 2026 వేడుక బెంగళూరులోని కోరమంగళ ఇండోర్ స్టేడియంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ అవార్డుల సంబరానికి దక్షిణాది సినీ తారలు విచ్చేసి సందడి చేశారు. ఈ వేడుకలో దక్షిణాది భాషల సంబంధించిన నటీనటులు హాజరై అలరించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ వేడుకలో భాగంగా తొలిరోజు తెలుగు, కన్నడ సినిమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నటీనటులు, సాంకేతిక నిపుణులు అవార్డులు అందుకున్నారు. మరి 'సైమా' 2026 అవార్డుల విజేతలు ఎవరో చూద్దాం రండి.

'మిరాయ్'లో హీరోగా నటించిన తేజ సజ్జా ఉత్తమ నటుడి అవార్డును అందుకున్నారు.

ఇక ఉత్తమ నటి (క్రిటిక్స్) అవార్డును 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంలో నటించిన ఐశ్వర్య రాజేశ్ కి దక్కింది.

ఉత్తమ హాస్యనటుడి అవార్డును బుల్లిరాజు అలియాస్ భీమల రేవంత్ దక్కింది. సంక్రాంతికి వస్తున్నాంలో నటనకు గానూ అతనికి దక్కింది.

ఇక 'కాంతార: చాప్టర్1'లో అద్భుతంగా నటించి ప్రేక్షకులను అలరించిన కన్నడ నటుడు రిషబ్‌శెట్టి ఉత్తమ నటుడి అవార్డు సొంతమైంది.

ఉత్తమ నటి (పరిచయ) -మోగ్లీ సినిమాకి గానూ సాక్షి మడోల్కర్ కి దక్కింది.

ఉత్తమ గేయ రచయిత: కోర్ట్ సినిమాకి గానూ పూర్ణా చారికి దక్కింది.

ఉత్తమ నటి (పరిచయ) - కోర్ట్ సినిమాకి గానూ శ్రీదేవి కి దక్కింది.

ఉత్తమ నటుడు (పరిచయ) - హర్ష్ రోషన్ (కోర్ట్)

ఉత్తమ సహాయ నటుడు - సత్యదేవ్ (కింగ్డమ్)

ఉత్తమ సహాయ నటి - శ్రద్ధా శ్రీనాథ్ (డాకు మహారాజ్)

ఉత్తమ సినిమాటోగ్రఫీ -కార్తిక్ ఘట్టమనేని (మిరాయ్)

ఉత్తమ నేపథ్య గాయకుడు -రమణ గోగుల (సంక్రాంతికి వస్తున్నాం)

ఉత్తమ నేపథ్య గాయని -సమీరా భరద్వాజ్ (కోర్ట్)







## రేణు దేశాయ్ 'కాశీ మజిలీ' స్ట్రీమింగ్

పవన్ కళ్యాణ్ 'బద్రి' సినిమాతో గుర్తింపు పొందిన రేణు దేశాయ్, ఇప్పుడు 'కాశీ మజిలీ' అనే లఘు చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ చిత్రం నేరుగా ఈటీవీ విన్ లో విడుదలైంది. ప్లాట్ ఫామ్ యొక్క 'కథా సుధ' సిరీస్ లో భాగంగా రూపొందించబడింది. యమున కిషోర్ దర్శకత్వంలో, జేకే ఆర్ట్స్ బ్యానర్‌పై జగదీష్ కుమార్ కల్లూరు నిర్మించిన ఈ చిత్రం, ఒకప్పుడు కోల్పోయిన ప్రేమకు సంతోషాన్ని పొందే మరో అవకాశం దొరుకుతుందా అనే అంశాన్ని ప్రస్తావిస్తూ తెరకెక్కించారు. పైగా వారణాసి ఘాట్ నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. కీలక సన్నివేశాలను అక్కడే చిత్రీకరించడం వల్ల ఈ ప్రేమకథకు ఒక ఆధ్యాత్మిక నేపథ్యం కూడా యాడ్ అయింది. ఈ చిత్రంలో శంకర్ ఇందుచూడన్ ప్రధాన పాత్ర పోషించగా, రేణు దేశాయ్ పలు సృజనాత్మక బాధ్యతలను చేపట్టారు. నటించడమే కాకుండా, ఆమె ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే మరియు సంభాషణలను కూడా అందించారు. రచయిత అబ్బూరి రవి సంభాషణల పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టగా, డాక్టర్ జోశ్యభట్ల సంగీతం సమకూర్చారు.

# లంకపై ఘనవిజయం.. 8వసారి ఆసియా కప్ ఎత్తిన భారత్..

ఫైనల్లో లంకను చిత్తు చేసిన హర్మన్ ప్రీత్ సేన.. 8వ సారి ఆసియ కప్ విజేతగా నిలిచింది. మొత్తంగా లీగ్‌లో ఒక్క ఓటమి లేకుండా భారత జట్టు విజేతగా నిలిచింది.మహిళల ఆసియా కప్ 2026 ఫైనల్ సమరంలో భారత మహిళల క్రికెట్ జట్టు అద్భుత విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. శ్రీలంక మహిళల జట్టుతో జరిగిన తుది పోరులో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆధిపత్యం చెలాయించిన భారత్, ఏకంగా 72 పరుగుల భారీ తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. మహిళల ఆసియా కప్ 2026 గ్రాండ్ ఫినాలేలో భారత జట్టు సమష్టిగా రాణించి ప్రత్యర్థిపై సంపూర్ణ విజయం నమోదు చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 183 పరుగుల భారీ స్కోరు సాధించిన టీమిండియా, పటిష్టమైన లక్ష్యాన్ని శ్రీలంక ముందు ఉంచింది. అనంతరం ఛేదనకు దిగిన లంక బ్యాటర్లను ఏ దశలోనూ కుదురుకోనీయకుండా భారత బౌలర్లు కట్టడి చేశారు. వరుస వికెట్లు కోల్పోతూ తీవ్ర ఒత్తిడికి గురైన శ్రీలంక జట్టు 20 ఓవర్లు ముగిసే సమయానికి 111 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో భారత అమ్మాయిలు 72 పరుగుల తేడాతో తిరుగులేని గెలుపును సొంతం చేసుకుని ట్రోఫీని ముద్దాడారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక ఆదిలోనే ఎదురుదెబ్బలు తిన్నది. భారత కట్టుదిట్టమైన బౌలింగ్ ధాటికి ప్రత్యర్థి బ్యాటర్లు ఎక్కువసేపు క్రీజులో నిలబడలేకపోయారు. వరుస విరామాల్లో వికెట్లు నేలకూలడంతో లంక ఇన్నింగ్స్ పూర్తిగా కుప్పకూలింది. ఓవర్లన్నీ ఆడినప్పటికీ చివరి బంతికి పదో వికెట్ కోల్పోయి 111 పరుగుల వద్దే ఆ జట్టు పోరాటం ముగిసింది. మొదట బ్యాటింగ్‌లో 183 పరుగులు చేసి కొండంత స్కోరును నమోదు చేయడమే కాకుండా, బౌలింగ్‌లోనూ అదే జోరును కొనసాగించడం భారత విజయానికి ప్రధాన కారణమైంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో చూపించిన పూర్తి ఆధిపత్యంతో లంకను చిత్తు చేసిన టీమిండియా, ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో మరోసారి తమ ఆధిపత్యాన్ని చాటుకుంది.




# టీ20ల్లో అభిషే'కింగ్'.. రసెల్ రికార్డు బ్రేక్.. సరికొత్త హిస్టరీలో కాటేరమ్మ కొడుకు!



అఫ్గానిస్థాన్ తో జరిగిన తొలి టీ20లో భారత యువ డాషింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో చెలరేగి సరికొత్త చరిత్ర లిఖించాడు. ప్రపంచ దిగ్గజాలను వెనక్కి నెడుతూ టీ20 ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 6000 పరుగుల మైలురాయిని తాకిన రెండో బ్యాటర్‌గా ఘనత సాధించాడు. అఫ్గానిస్థాన్‌తో జరిగిన తొలి టీ20 పోరులో సంజు శాంసన్ వికెట్ ఆరంభంలోనే పడిపోయినప్పటికీ, అభిషేక్ శర్మ ప్రత్యర్థి బౌలర్లపై నిర్దాక్షిణ్యంగా ఎదురుదాడి చేశాడు. కేవలం 22 బంతుల్లోనే మెరుపు హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న ఈ ఎడమచేతి వాటం బ్యాటర్, బంతుల పరంగా టీ20 క్రికెట్ చరిత్రలో రెండో వేగవంతమైన 6000 పరుగుల ఘనతను అందుకున్నాడు. ఈ క్రమంలో కేవలం 3420 బంతుల్లోనే ఆరు వేల పరుగుల మార్కును అధిగమించి ఆండ్రీ రసెల్, టిమ్ డేవిడ్, ఫిల్ సాల్ట్ వంటి పవర్ హిట్టర్ల రికార్డులను తిరగరాశాడు. భారత క్రికెట్ జటు తరఫున అంతర్జాతీయ మ్యాచ్‌లతో పాటు వివిధ టీ20 లీగ్‌లలో అతడు చూపించిన నిలకడైన దూకుడుతో ఈ అరుదైన ఘనత సాధ్యమైంది. ప్రపంచవ్యాప్తంగా టీ20ల్లో అతి తక్కువ బంతుల్లో 6000 పరుగులు సాధించిన ఆటగాళ్లలో న్యూజిలాండ్ హిట్టర్ ఫిన్ అలెన్ 3386 బంతులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఆ తర్వాత స్థానాన్ని 3420 బంతులతో అభిషేక్ శర్మ కైవసం చేసుకోగా, రసెల్ 3550 బంతులతో మూడో స్థానంలో, టిమ్ డేవిడ్ 3681 బంతులతో నాలుగో స్థానంలో ఉన్నారు. ఈ మైలురాయిని చేరుకోవడానికి అభిషేక్ 203 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. మొత్తం కెరీర్‌లో 32కు పైగా సగటు, 175కు పైగా స్ట్రైక్ రేట్‌తో రాణించాడు. ఇందులో 9 సెంచరీలు కూడా ఉన్నాయి. భారత బ్యాటర్లలో టీ20ల్లో ఇది రెండో అత్యధిక శతకాల రికార్డు. ఇక భారత్ తరఫున ఆడిన 57 అంతర్జాతీయ టీ20లలో 189.68 స్ట్రైక్ రేట్‌తో 1711 పరుగులు సాధించాడు. వీటిలో 2 సెంచరీలు, 12 అర్ధశతకాలు ఉన్నాయి. అంతర్జాతీయ టీ20ల్లో భారత్ తరఫున అత్యధిక 50+ స్కోర్లు చేసిన ఆటగాళ్ల జాబితాలో 14 సార్లతో అభిషేక్ ఐదో స్థానంలో ఉన్నాడు. విరాట్ కోహ్లీ 39, రోహిత్ శర్మ 37, సూర్యకుమార్ యాదవ్ 29, కేఎల్ రాహుల్ 24 సార్లు ఈ ఘనత సాధించారు. అభిషేక్ చేసిన 14 అర్ధశతకాల్లో 12 సార్లు 25 కంటే తక్కువ బంతుల్లోనే హాఫ్ సెంచరీలు నమోదు చేసి రికార్డు నెలకొల్పాడు.






VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com